* అమ్మనుడి : 01. 02. 2022 *

* అమ్మనుడి = 01-02-2022 *

# చిన్నారుల నోట వేమన పద్యాల ఊట



వేమన సాహిత్య వికాస భవన ప్రారంభోత్సవ సంచికను ఆవిష్కరణిస్తున్న ఆం.ప్ర. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ అరెమండ వరప్రప్రసాదరెడ్డి, ఆం.ప్ర పాఠశాల విద్యానియంత్రణ పర్యవేక్షణ కమిటి వైస్ ఛైర్మెన్ శ్రీమతి విజయ శారదారెడ్డి



బహుమతి ప్రదానం చేస్తున్న శాసనసభ్యులు ఆచార్య మేరుగ నాగార్జున



సన్మాన పత్రాన్ని స్వీకరిస్తున్న డా॥ లక్ష్మీపార్వతి



గయోపాఖ్యానం నాటకాన్ని ప్రదర్శించిన విజయషణ్ముఖీరాజు, కృష్ణచైతన్య

మోదుకూరు వేమన సాహిత్య భవనంలో మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ, మరియూ ఆంధ్రలొయోలా కాలెజీ విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 19,20 తేదీలలో జరిగిన వేమన జయంతి ఉత్సవాలలో మార్మోగిన వేమన పద్యాల హోరు నలుదిశలా వ్యాపించింది. చుండూరు, అమృతలూరు మండలాలలోని విద్యార్థులకు నిర్వహించిన వేమన పద్యపఠన పోటీలో సుమారు 150 మంది చిన్నారులు పాల్గొని గొంతెత్తి వేమన పద్యాలను ఆలపించారు.

19వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిశాఖ అధ్యక్షులు డా॥ ఆరెమండ వరప్రసాదరెడ్డి, ఆయన సతీమణి ఆరెమండ విజయశారద(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యానియంత్రణ అధికార శాఖ ఉపాధ్యక్షురాలు) మోదుకూరు వేమన జయంతి ఉత్సవాలలో పాల్గొని తమ సందేశాన్ని వినిపించారు.

తరువాత కళాలయ చారిటబుల్ ట్రస్టు సంచాలకులు శ్రీమతి గూడూరు లక్ష్మి సామాజిక సేవా దృక్పథం గురించి ఉపన్యసించారు. ఆంధ్రప్రదేశ్ ఆడిట్ విభాగం సహాయ అధికారి శ్రీమతి భారతి ఉపన్యసించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తెలుగు విభాగం అధిపతి డా॥ నారిశెట్టి వెంకట కృష్ణారావు శ్రావ్యంగా వేమన పద్యాలను ఆలపిస్తూ వేమనను ప్రజాకవిగా కొనియాడారు.

20వ తేదీన వేమూరు నియోజకవర్గ శాసన సభ సభ్యులు గౌ॥ ఆచార్య మేరుగ నాగార్జున పద్య పోటీకి విచ్చేసిన విద్యార్థులకు ప్రశంస,యోగ్యతా పత్రాలను అందజేసి ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు డా॥ నందమూరి లక్ష్మీపార్వతి, గుంటూరు జిల్లా పూర్వ కలెక్టర్ శ్రీ శామ్యూల్ ఆనందకుమార్ ఐఏయస్, పద్యపఠన పోటీ విజేతలకు బహుమతులు అందించారు. కలెక్టర్ గారు వేమన పద్యాల పట్ల తమ ప్రియత్వాన్ని వివరించారు.

ఆ తరువాత మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ వారు తమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మొవ్వా వీరారెడ్డి గారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వేమన సాహితీ పురస్కారాన్ని డా॥ శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి అందచేశారు. శ్రీ శామ్యూల్ ఆనందకుమార్ గారు, డా॥ మొవ్వా వాసవి, శ్రీమతి గూడూరు లక్ష్మి ప్రసంగించారు. శ్రీ తియ్యగూర సీతారామిరెడ్డి అనువదించిన 'మిగారుమాత విశాఖ' అనే బౌద్ధ చిరుగ్రంథాన్ని శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి ఆవిష్కరించగా శ్రీ గోళ్ళ నారాయణరావు పుస్తక సమీక్ష చేశారు.

* ఆంధ్రజ్యోతి : 01.11.2021 *



స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌లో పాల్గొన్న యువతీ, యువకులు

## స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌లో 64 మందికి ఉద్యోగాలు

**భారతీనగర్, అక్టోబరు 31:** నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ కనెక్ట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి పి.ప్రణయ్ అన్నారు. వెటర్నరీ కాలనీలోని ఆంధ్రలయోల కాలేజీలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌లో జిల్లా నుంచి ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, డిప్లమో, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన 168 మంది పాల్గొన్నారని, 64మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని ప్రణయ్ తెలిపారు. లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, ఈ.ఎస్.సి కో-ఆర్డినేటర్ సహయ భాస్కర్ పర్యవేక్షించారు

* ఆంధ్రప్రభ : 1:11:2021 *

## 'లయోలా'లో స్కిల్ కనెక్ట్ డ్రైవ్
## 64 మందికి ఉద్యోగాలు

**జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్**



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న సిబ్బంది

**గుణదల, అక్టోబర్ 31(ప్రభ న్యూస్) :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెటర్నరీ కాలనీలోని ఆంధ్ర లయోలా కాలేజ్‌లో ఆదివారం స్కిల్ కనెక్ట్ డ్రైవ్ ను నిర్వహించారు. స్కిల్ కనెక్ట్ డ్రైవ్ లో 168 మంది హాజరు కాగా అందులో 64 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్, ఆంధ్ర లయోలా కాలేజ్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, ఈ.ఎస్.సి కో-ఆర్డినేటర్ సహాయ భాస్కరన్ తెలియజేసినారు. ఈ అవకాశాన్ని ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, డిప్లమా, ఎనీ గ్రాడ్యుయేషన్,పోస్ట్‌గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన విద్యార్థులు ఈ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకున్నారని మరియు కార్యక్రమంలో భాగంగా అపెక్స్ అడ్వాన్స్డ్ జియో స్పేషియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు జిఐఎస్ ఎనలిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, బైజూస్ కంపెనీ నందు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, అడెప్ట్ టాలెంట్ అక్విజిషన్ కంపెనీ నందు యూ.ఎస్ ఐ.టి రిక్రూటర్, రాండ్స్టాడ్ కంపెనీ నందు బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్షిప్ మేనేజర్, నవతా రోడ్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ నందు వేర్హౌస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, జాన్సన్ లిఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు ట్రైనీ ఎగ్జిక్యూటివ్ గా ఇంటర్వ్యూస్ నిర్వహించి ఎంపిక చేశారని

## ఉద్యోగాలకు 64 మంది ఎంపిక

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆంధ్రా లయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'స్కిల్ కనెక్ట్ డ్రైవ్' ను ఆదివారం నిర్వహించారు. ఈ మేళాకు 168 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 64 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్, సమన్వయకర్త సహాయ భాస్కరన్ అభినందించారు.



అభ్యర్థినిని ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధి

* ఈనాడు : 01.11.2021 *

6. National Seminar, 25.04.2022

ఈనాడు : 02-05-22



# శాస్త్రీయ అధ్యయనంతోనే భాషపై పట్టు

7. Guest Lecture, 02.05.2022

* సాక్షి 03-01-2022 *

# పుస్తక మహోత్సవానికి కరోనా దెబ్బ

- బుక్ ఫెస్టివల్‌లో తగ్గిన స్టాళ్లు
- 385 నుంచి 170కు తగ్గిన స్టాళ్ల సంఖ్య
- ప్రముఖ ఆంగ్ల ప్రచురణ సంస్థలకు ఆర్థిక ఇబ్బందులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): కరోనా మహమ్మారి ప్రచురణల రంగాన్నీ వదల్లేదు. కరోనా నేపథ్యంలో అన్ని రంగాలు అతలాకుతలమైన విషయం విదితమే. దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. 32వ విజయవాడ పుస్తక మహోత్సవంపైనా కరోనా ప్రభావం పడింది. ఏటా నూతన సంవత్సరం ఆగమన వేళ పుస్తక మహోత్సవం కొలువుదీరుతుంది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రచురణకర్తలు తమ స్టాళ్లను పుస్తక మహోత్సవంలో ఏర్పాటు చేసి, తమ సాహిత్యాన్ని ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తుంటారు. ఈ ఏడాది చాలా ప్రచురణ సంస్థలు పుస్తక మహోత్సవానికి రాలేదు. కరోనా నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సంస్థలు ఖర్చులకు వెనుకాడటమే ఇందుకు కారణమని తెలుస్తోంది.

**భారీగా తగ్గిన స్టాళ్లు**

విజయవాడ పుస్తక మహోత్సవం దేశంలోనే రెండో అతి పెద్ద పుస్తక మహోత్సవంగా ప్రచురణ రంగ ప్రముఖులు చెబుతుంటారు. కోల్‌కత్తా బుక్ ఫెయిర్ తరువాత అంత పెద్ద స్థాయిలో విజయవాడలోనే పుస్తక మహోత్సవం జరుగుతుంది. 1989లో ప్రారంభమైన విజయవాడ పుస్తక మహోత్సవంలో ఏటా 300లకు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తుంటారు. 2016లో అత్యధికంగా 385 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అందులో సగం స్టాళ్లు కూడా ఏర్పాటు కాలేదు. పుస్తక మహోత్సవం సన్నాహాల్లో 200 స్టాళ్లు ఏర్పాటవుతాయని నిర్వాహకులు భావించారు. కానీ వాటి సంఖ్య 170కు పరిమితమైంది. పలు సంస్థలు స్టాళ్లు ఏర్పాటు చేస్తామని ముందస్తు సమాచారం ఇచ్చినా, ఆ తరువాత వెనక్కు తగ్గాయి.

**పుస్తకమహోత్సవానికి రాని ప్రముఖ సంస్థలు**

ఈ ఏడాది పలు ప్రముఖ ఆంగ్ల సాహితీ ప్రచురణ సంస్థలు పుస్తక మహోత్సవానికి రాలేదు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ తోపాటుగా పలు విద్యారంగ ప్రచురణ సంస్థలు ఈ ఏడాది స్టాళ్లు ఏర్పాటు చేయలేదు. పలు సంస్థలు ప్రత్యేకంగా కొన్ని స్టాళ్లకు ఆర్థిక సహకారాన్ని అందిస్తుంటాయి. ఆ క్రమంలో స్థానిక బుక్‌సెల్లర్లు తమ సౌజన్యంతో స్టాళ్లు ఏర్పాటు చేస్తుంటారు. ఈ సారి అటువంటి ప్రోత్సాహకాలు లేకపోవటంతో 40 నుంచి 50 వరకూ స్టాళ్లు ఏర్పాటు కాలేదని నిర్వాహకులు పేర్కొన్నారు.



పుస్తక మహోత్సవంలో పుస్తక ప్రియులు

**సమాజానికి ప్రమాదం**

పుస్తకాల విక్రయాలు లేకుంటే సమాజానికి ప్రమాదమని మేధావులు అభిప్రాయపడుతున్నారు. సామాజిక వికాసానికి, సమాజ పురోభివృద్ధికి, రుగ్మతలను రూపుమాపేందుకు సాహిత్యం అండగా ఉంటుంది. అటువంటి సాహిత్యానికి మూలమైన పుస్తకాల వినియోగం తగ్గితే అది సమాజానికి మేలు కాదని పలువురు పేర్కొంటున్నారు. కరోనా నేపథ్యంలో పుస్తకాల విక్రయాలు తగ్గుతున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని సూచిస్తున్నారు.

## ప్రముఖ సంస్థలకు ఆర్థిక ఇబ్బందులు



దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కరోనా పరిస్థితులతో పుస్తక ప్రచురణ రంగం తీవ్రంగా ప్రభావితమైంది. పుస్తకాల విక్రయాలు భారీగా పడిపోయాయి. పెద్ద సంస్థలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు కొనసాగితే భవిష్యత్‌లో ఈ రంగం మరింత సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది.

– లక్ష్మయ్య, కార్యదర్శి, బుక్‌ఫెస్టివల్ సొసైటీ

## స్టాళ్లు బాగా తగ్గాయి



కరోనా పరిస్థితులతో పుస్తక విక్రయాలు తీవ్రంగా దిగజారాయి. ఈ క్రమంలో పుస్తక మహోత్సవంలోనూ స్టాళ్ల సంఖ్య బాగా తగ్గింది. తెలుగునాట ఉన్న ప్రచురణ రంగ సంస్థలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. ఆ ప్రభావం పుస్తక మహోత్సవంపైనా బాగా పడింది. కరోనా థర్డ్ వేవ్ వస్తుందని అంటున్నారు. ఈ పరిస్థితులతో ఆందోళనగా ఉంది.

– బి.బాబ్జీ, పూర్వ అధ్యక్షుడు, బుక్ ఫెస్టివల్ సొసైటీ

2021-2022

* 04.02.2022 ఈనాడు *

4.Felicitating RDC cadets:

The cadets from Andhra Loyola college who got selected in RDC were congratulated by Dr.Fr. G.A.P. Kishore, Principal of Loyola college in the college on **4th February ,2022**

Along with the concerned NCC officers.

## ఎన్‌సీసీ క్యాడెట్లకు అభినందనలు



క్యాడెట్లను అభినందిస్తున్న ప్రిన్సిపల్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ మిల్కీయోర్, ఇతర అధికారులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** దిల్లీలో గణతంత్ర దిన వేడుకల్లో పాల్గొనే అరుదైన అవకాశం ఆంధ్రా లయోల కళాశాల ఎన్‌సీసీ విభాగాలకు చెందిన నలుగురు క్యాడెట్లు దక్కించుకున్నారు. కవాతులో పాల్గొని తిరిగి వచ్చిన వారిని శనివారం కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ మిల్క్‌యోర్, మూడు విభాగాల అధికారులు అభినందించారు. కళాశాల నేవీ సబ్ లెఫ్టినెంట్ పరమేశ్వరరావు, ఫ్లయింగ్ ఆఫీసర్ జాన్సన్, లెఫ్టినెంట్ నిరంజన్, లెఫ్టినెంట్ నాగార్జున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కె. శ్రీనివాస్, పద్మ జనార్ధన రెడ్డి తదితరులు**

గుణదల(విజయవాడ తూర్పు): పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ శాస్త్రవేత్త కె. శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో పర్యావరణ అధ్యాయనాల్లో నూతన పోకడలు అనే అంశంపై జాతీయ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. పర్యావరణలో ఏర్పడుతున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. నానాటికీ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడంలో అందరూ బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. మరో అతిథిగా హాజరైన విద్యుత్ శాఖ సీఎండీ పద్మ జనార్ధన రెడ్డి వివిధ రకాలుగా తయారు చేసే విద్యుత్ ఉత్పత్తుల గురించి వివరించారు. పర్యావరణంలో సహజంగా ఉండే వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి వినియోగంపై ప్రసంగించారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమానికి పలు పరిశోధనా సంస్థల ప్రతినిధులు హాజరై తమ ప్రతిపాదనలు సమర్పించారు. లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, అధ్యాపకులు ఫాదర్ రాజు, బి. శివకుమారి, ఎం.వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో వృక్షశాస్త్ర,వ్యవసాయంపై సదస్సు

గుణదల, డిసెంబర్ 3(ప్రభన్యూస్) : ఆంధ్ర లయోల కళాశాల వృక్షశాస్త్ర, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి విభాగాలు డిసెంబర్ 3,4 తేదీలలో వ్యవసాయం, పర్యావరణ అధ్యయనాలలో నూతన పోకడలు అనే అంపంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సును శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సెయింట్ జిఏపి కిషోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ సంస్థ నుండి కె. శ్రీనివాస్ విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఏపిసిపిడిసిఎల్, ఎల్ ఎండి పద్మా జనార్ధన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆఫ్ లైన్ ద్వారా 165 మంది పత్రాలను అందజేశారు. 175 మంది ఆన్ లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సదస్సుకు 3 దేశాల నుండి, 11 రాష్ట్రాల నుండి 55 కళాశాలలు, 14 యూనివర్సిటీస్ లు 5 పరిశోధన సంస్థల నుండి పరిశోధనా పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డి. శివకుమారి, ఎం. వెంకట లక్ష్మీ ఉన్నారు.

* ఆంధ్రప్రభ : 04.12.2021 *

* [illegible] : 05-09-2021 *



SAKSHI - 05-09-2021

# మహిళలకు వరం దిశ యాప్

దిశ పోలీస్ స్టేషన్ సీఐ వాసవి



మాట్లాడుతున్న దిశ స్టేషన్ సీఐ వాసవి

గుణదల (విజయవాడ తూర్పు): దిశ యాప్ మహిళలకు వరమని దిశ పోలీస్ స్టేషన్ సీఐ వాసవి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల సెమినార్ హాల్‌లో దిశ యాప్‌పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. సీఐ వాసవి మాట్లాడుతూ మహిళా భద్రత కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కలుగుతోందన్నారు. మహిళలపై పెరుగుతున్న దాడులు, అత్యాచారాలను నియంత్రించేందుకు పోలీసు వ్యవస్థ కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా దిశ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమకు అపాయం కలుగుతుందన్న అనుమానం వచ్చిన సమయంలో దిశ యాప్ ద్వారా తమను తాము రక్షించుకోవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎస్ రాజు, అధ్యాపకులు శామ్యూల్ దయాకర్, కృపారావు, టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Eenadu - 05-09-2021

# విద్యార్థినులకు ఆత్మస్థైర్యం అవసరం



విద్యార్థినులతో పోలీస్ అధికారిణి వాసవి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఆత్మస్థైర్యం, క్రమశిక్షణాయుత ప్రవర్తన కలిగి ఉండాలని పోలీస్ అధికారిణి వాసవి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో ఉమెన్ సెల్, ఎస్ఎస్ఎస్ శాఖల ఆధ్వర్యంలో దిశ యాప్, మహిళల రక్షణపై శనివారం ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్‌తో యువతులు రక్షణ పొందాలని, యాప్‌తో తమను తాము రక్షించుకోవాలన్నారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాజు, ఎస్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

* ఆంధ్ర ప్రభ : 05.12.2021 *

# మానసిక వికాసానికి,శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

- శాప్ వైస్ చైర్మన్ ఎన్ ప్రభాకర్‌రెడ్డి



పటమట,డిసెంబర్4(ప్రభ న్యూస్): మానసిక వికాసానికి, శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని శాప్ వైస్ చైర్మన్ ఎన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన వార్షిక క్రీడా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. తొలుత జెండా ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల సమయంలో హ్యాపీ హార్మోన్ ప్రవిస్తుందన్నారు.తద్వార శరీరంలో ఉత్సాహం కలగడంతో పాటు వ్యాదినిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ తనను తాను సంతోషంగా ఉంచుకోవడానికి కనీసం ఒక గంట మైదానంలో గడపాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఎన్‌సిసి క్యాడెట్‌లు, ఎన్‌ఎస్‌ఎస్, బాలికల విభాగం, వివిధ బృందాల నాలుగు వింగ్‌ల మార్చ్‌పాస్ట్ ఈ కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచింది. మార్షల్ ఆర్ట్స్, రైఫిల్ షూటింగ్, ఎన్‌సిసి క్యాడెట్‌ల ద్వారా యుద్ధ దృశ్యాలను నేర్చుకునే విద్యార్థి బృందాల ప్రదర్శనలు, ఈవెంట్‌లో భాగంగా నృత్యాలు, బాలురు, బాలికలకు 4-400 మీటర్ల రిలే, 100 మీటర్ల రేసు వంటి ఈవెంట్‌లు కూడా ఉన్నాయి. ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్‌ను చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు కైవసం చేసుకోగా రన్నర్స్ గా రెండవ సంవత్సరం డిగ్రీ విద్యార్థులు సొంతం చేకున్నారు. ఈ సందర్భంగా జాతీయ , రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన విశిష్ట క్రీడాకారులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, కరస్పాండెంట్ ఫాదర్ సహాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ రాజు, ఫాదర్ మెల్కియర్, స్పోర్ట్స్ డైరెక్టర్ ఫాదర్ రాయప్పతో పాటు కళాశాల ఇంటర్ డిగ్రీ, పీజీ విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి : 05.12.2021 *

# క్రీడలతో మానసిక వికాసం



స్పోర్ట్స్ మీట్‌లో క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న శాప్ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

## శాప్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

గుణదల(విజయవాడ తూర్పు): క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో దోహద పడతాయని శాప్ వైస్ చైర్మన్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాలలో వార్షిక క్రీడా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థలల్లో క్రీడలకు ప్రాధ్యానం పెరగాలని చెప్పారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడాల్లోనూ విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం సాధ్యమని తెలిపారు. విద్యార్థులు సైతం ర్యాంకులకే పరిమితం కాకుండా మంచి క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. జాతీయ క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి పేరు తెవాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ఔన్నత్యాన్ని తెలియజేసేందుకు ఏటా వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హార్స్ రైడింగ్, ఫుట్‌బాల్, క్రికెట్, హాకీ, తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిగ్రీ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కై వసం చేసుకున్నారు. క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఫాదర్ రాజు, స్పోర్ట్స్ డైరెక్టర్ ఫాదర్ రాయప్ప, ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల క్రీడా విన్యాసాలు

# ఉత్సాహంగా క్రీడాదినం



శాప్ ఎండీ ప్రభాకరరెడ్డి నుంచి ట్రోఫీ అందుకుంటున్న డిగ్రీ తృతీయ ఏడాది విద్యార్థులు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల వార్షిక క్రీడా దినోత్సవం శనివారం సందడిగా జరిగింది. ఈ క్రీడా వేడుకలకు శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై త్రివిధ దళాల ఎన్‌సీసీ కేడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పలు క్రీడలతో పాటు తైక్వాండో, క్రీడాకారులు చేసిన ప్రదర్శన ఆసక్తిగా సాగింది. పోటీల్లో డిగ్రీ తృతీయ సంవత్సరం బృందం 152 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఉత్తమ జట్టుగా తృతీయ సంవత్సరం సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపికైంది. ఉత్తమ క్రీడాకారులుగా వి.సాగర్‌బాబు, బి.భరత్, సీహెచ్ గోపీ కృష్ణారెడ్డి, కె. పూజిత ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. వ్యాయామ విద్యా అధ్యాపకుడు జేవీ నాగేంద్రప్రసాద్ ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఫాదర్ జీఏపీ కిషోర్, రెక్టర్ ఫాదర్ ఎస్‌జే బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ ఎస్‌జే సహాయరాజ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

* ఈనాడు : 05.12.2021 *

ఆంధ్రప్రభ: 6.02.2022

# 2021-22



ఆంధ్రప్రభ 05

## ఎన్‌సీసీ క్యాడెట్లకు అభినందనలు

క్యాడెట్లను అభినందిస్తున్న ప్రిన్సిపల్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ ముక్కియార్, ఇతర అధికారులు

## ఎన్‌సీసీ కేడెట్లకు అభినందనల వెల్లువ

* ఈనాడు: 06.05.2022 *

# క్రమశిక్షణతో కూడిన విద్యతో రాణింపు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే ఏ రంగంలోనైనా రాణించవచ్చని బాపట్ల అగ్రికల్చర్ కళాశాల స్టాటస్టిక్స్ విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఫెస్ట్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖలో మరిన్ని పరిశోధనలు జరగాలని, విద్యార్థులు ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. తొలుత కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జి బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగం వైపు యువత దృష్టి పెడితే దేశాభివృద్ధి సాధ్య పడుతుందని చెప్పారు. కళాశాల అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ విభాగాధిపతి ఎం.వెంకటలక్ష్మి, రమ్యకృష్ణ, బి.శివ రామరాజు, జె.మాధురి, పి.సాయి, శామ్యూల్ దయాకర్ పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



డాక్టర్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ఫాదర్ బుజ్జిబాబు, తదితరులు

5

* ఆంధ్రప్రభ : 07.04.2022 *

## ప్రాంగణ ఎంపికల్లో లయోలా విద్యార్థుల ఎంపిక



**గుణదల, మే 6 (ప్రభన్యూస్):** హైదరాబాద్‌కు చెందిన ట్యూరింగ్‌మైండ్స్-ఏఐ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో ఆంధ్రలయోలా కళాశాల విద్యార్థులు 17 ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తెలిపారు. బీఎస్సీ విద్యార్థులను మెషిన్ లెర్నింగ్ అనలిస్ట్‌లుగా ఎంపిక చేసారని తెలిపారు. క్యాంపస్‌లో జరిగిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో సంవత్సరానికి 5.28 లక్షల అత్యధిక వేతనంతో ఈ ఎంపిక జరగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిషా, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మేఘన, కంపెనీ అనిట్ మేనేజర్, డాక్టర్ జి సహాయ భాస్కరన్, ప్లేస్‌మెంట్ సెల్ నుండి డాక్టర్ రాజీవ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## ప్లేస్‌మెంట్ డ్రైవ్‌తో విద్యార్థులకు ఉద్యోగ భరోసా

**గుణదల (విజయవాడ తూర్పు):** ప్లేస్ మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నట్లు టర్నింగ్ మైండ్స్ సంస్థ మేనేజర్ కృష్ణ చైతన్య అన్నారు. ఆంధ్రలయోల కళాశాలలో బీఎస్సీ విద్యార్థులకు శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సైన్స్ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఆధారిత ఉద్యోగాలకు సైన్స్ విద్యార్థులు అర్హత సాధించడం ఆనందదాయకమన్నారు. తమ సంస్థలో ఉద్యోగ అర్హత పొందిన విద్యార్థులకు 9 నెలలు ట్రైనింగ్ ఉంటుందని చెప్పారు. ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి మంచి జీతంతో ఉద్యోగాలు ఉంటాయని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అనతి కాలంలోనే ఉద్యోగాల్లో స్థిరపడటం ఆయా విద్యార్థులకు శుభపరిణామమన్నారు. అనంతరం విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, కో ఆర్డినేటర్ జి.సహాయభాస్కరన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

సాక్షి : 07.04.2022

## కొలువులకు ఎంపిక

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన 17 మంది బీఎస్సీ విద్యార్థులు టర్నింగ్ మైండ్స్-ఏఐ(హైదరాబాద్) సంస్థలో మెషిన్ లెర్నింగ్ అనలిస్ట్‌లుగా ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ శుక్రవారం తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.5.28 లక్షల వేతనం లభిస్తుందని చెప్పారు. క్యాంపస్ రిలేషన్స్ మేనేజర్ పవన్, రిక్రూట్‌మెంట్ హెడ్ పవన్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు : 07.04.2022

* ఈనాడు : 08.04.2022 *

# పారిశ్రామికవేత్తలుగా రాణించాలి



మిస్టర్, మిస్ బీమస్‌గా ఎంపికైన యశ్వంత్, నక్రిమా

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి బి. సుధీర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ‘బీమస్ 2కె22’ జాతీయ స్థాయి పోటీలు గురువారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కామర్స్ విభాగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. మిస్టర్ బీమస్‌గా కేబీఎన్ కళాశాల నుంచి యశ్వంత్, మిస్ బీమస్‌గా సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఆఫ్ హైదరాబాద్ కళాశాల విద్యార్థిని నక్రిమా ఎంపికయ్యారు. పోటీలను కామర్స్ విభాగాధిపతి బి. శ్యామ్ సుందర్, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జిబాబు, కో-కన్వీనర్ సి.వీరయ్య చౌదరి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జాస్తి నాగేంద్రప్రసాద్ పర్యవేక్షించారు.

# APSSDC to offer skill training for RPO jobs

HANS NEWS SERVICE
VIJAYAWADA




Government Advisor Challa Madhusudan Reddy addressing students at Andhra Loyola College in Vijayawada on Tuesday

KEEPING in view of high demand for technical recruiters, AP State Skill Development Corporation (APSSDC) initiated training programme for degree and engineering students for Recruitment Process Outsourcing (RPO) jobs, said Challa Madhusudhan Reddy, advisor to the State Skill Development and Training Department.

Addressing the students of Andhra Loyola College on Tuesday over the sensitisation programme on skill training for RPO Jobs, he said that it is apt to mention here that post-Covid requirement has abnormally gone up by seven times, according to a survey conducted online by LinkedIn.

Madhusudhan Reddy said that the whole industry is shifting from programming-based jobs to RPO-based jobs. This will provide an opportunity to the second and third year students to earn up to Rs 20,000 per month while studying. It also helps them to interact with clients based in the USA and have an idea over the emerging job markets.

AP government special representative to North America Ratnakar Pandugayala said that the RPO jobs can fetch more money than programme-based software jobs. Recently there is a shift in providing jobs. The industry wants to provide jobs locally. Earlier, IT jobs were available in only cities whereas the industry is now focusing on providing jobs locally at small towns. The need is to provide uninterrupted power supply and high-speed internet. Chief Minister Jagan Mohan Reddy is focusing on these two aspects of providing infrastructure in small towns and villages to meet the emerging need.

Chief General Manager (Technical) of APSSDC Dr Ravi K Gujjula said that the interested students with good communication skills and fluency in English, e-mail writing skills, highly motivated, passionate and result-driven can register through APSSDC website. The selection for the training will be based on Basic English test followed by submitting a self-made short video. The selected students will be provided with 40 hours of training through Nandi Foundation on communication and life skills, business and e-mail etiquette, negotiation skills and time management skills. There will also a second part of 40 hours on-the-job training for simulation experience.

RPO head of the CONCH Technologies Y Balu, APSSDC district manager Pranay, principal Fr Kishore, coordinator Dr G Sahaya Baskaran, degree students participated.

* ఈనాడు : 08/12/2021 *

# సాంకేతిక నిపుణులకు డిమాండ్




చల్లా మధుసూదన్‌రెడ్డిని సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థిని

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** కొవిడ్ తర్వాత టెక్నికల్ రిక్రూటర్లకు 7 రెట్లు డిమాండ్ పెరిగిందని ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షణ విభాగం సలహాదారు చల్లా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల శిక్షణను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోగ్రామింగ్ ఆధారిత ఉద్యోగాల నుంచి రిక్రూట్‌మెంట్ ప్రాసెస్, అవుట్ సోర్సింగ్ వైపు మార్పు జరుతోందన్నారు. దీని ద్వారా ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు చదువుతున్నప్పుడే నెలకు రూ.20వేలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రోగ్రాం ఆధారిత సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కంటే ఆర్‌పిఓ ఉద్యోగులు ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి రత్నాకర్ పండుగాయల అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ టెక్నికల్ సీజీఎం డాక్టర్ రవి కె గుజ్జుల మాట్లాడుతూ ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. ఆర్‌పీవో ప్రతినిధి వై.బాలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ ప్రణయ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, సమన్వయకర్త డాక్టర్ జి

08.12.2021

# NCC ACTIVITES DURING 2021-2022

1.Azadi ka amrit Mahotsav:

On the occasion of azadi ka amrit Mahotsav "Felicitation of NOK of martyrs" was held in Andhra Loyola college on **8th December,2021**

By 17(A) Bn. Kakinada have organized and 8(A) Naval Capt. R. Srinivas Rao , and all the cadets of ncc actively took part in the event.



* DECCAN CHRONICLE 08/12/

# APSSDC STARTS TRAINING FOR STUDENTS IN RPO

DC CORRESPONDENT
VIJAYAWADA, DEC. 7

Adviser to government on skill development and training, Challa Madhusudhan said there is high demand for technical recruiters and the post-Covid scenario has seen a seven-fold rise in such a requirement. The AP State Skill Development Corporation (APSSDC) conducted a sensitisation programme for students on skill-training and RPO jobs at the Andhra Loyola College here on Tuesday.

Madhusudhan Reddy said that, taking advantage of this, the APSSDC has initiated training for students of Degree and Engineering colleges for Recruitment Process for Outsourcing of jobs.

He said this will provide an opportunity to the second and third-year students to earn up to ₹20,000 per month while doing their degree course. He explained that it helps them interact with clients based in the US and have an idea over the emerging job markets.

The AP government's special representative to North America, Ratnakar Pandugayala, said RPO jobs could fetch more money than programme-based software jobs. "Recently, there is a shift in providing jobs. The industry wants to provide jobs locally. Earlier, IT jobs were available in cities. Now the industry is focusing on providing jobs in small towns. There is a need to provide uninterrupted power supply and high-speed internet for RPOs."

He said Chief Minister Jagan is focusing on these two aspects — for providing infrastructure in small towns and villages — to meet the emerging need. APSSDC, CGM Dr Ravi Gujjula, said interested students with good communication skills and fluency in English, as also e-mail writing skills, those who are highly motivated, passionate and result-driven can register for such assignments through the APSSDC website.

# టెక్నికల్ రిక్రూటర్లకు మార్కెట్లో డిమాండ్

• ఏపీఎస్ఎన్డీసీ సలహాదారు చల్లా

**అమరావతి, ఆంధ్రప్రభ:** ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో టెక్నికల్ రిక్రూటర్లకు అధిక డిమాండ్ ఉందని.. కోవిడ్ తర్వాత లింక్డ్ఇన్ సర్వే ప్రకారం టెక్నికల్ రిక్రూటర్ల డిమాండ్ 7 రెట్లు పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని మన రాష్ట్రంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం కోసం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డీసి) ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ (ఆర్పీవో) ఉద్యోగాల కోసం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల క్యాంపస్ లో



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు.

## పట్టణాల్లో ఉద్యోగాల కల్పనపై దృష్టి

ప్రోగ్రాం ఆధారిత సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కంటే ఆర్పిఓ ఉద్యోగాల ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చుని ఏపీ

ఆంధ్రప్రభ
08/12/2021

09-12-2021

# అమరవీరులను ఆదర్శంగా తీసుకోవాలి

**● ఆంధ్ర నావెల్ విభాగం కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు**

**భారతీనగర్, డిసెంబరు 8 :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం 17(ఎ) బీఎన్ ఎన్‌సీసీ విజయవాడ, కాకినాడ విభాగాల సంయుక్తంగా ఆంధ్రాలయోలా కళాశాలలో కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ లక్ష్మీనిరంజన్ పర్యవేక్షణలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర నావెల్ విభాగం కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ: అప్పటి అమరవీరుల త్యాగాలవల్లే ఇప్పుడు మన భారతదేశ ప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి త్యాగమూర్తుల కుటుంబాలను సన్మానించుకోవడం మన బాధ్యత, కర్తవ్యంగా భావించాలన్నారు. భారతదేశ పౌరులు ముఖ్యంగా ఎన్‌సీసీ సిబ్బంది ఆ త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన అమరవీరులు గన్నర్ శామ్యూల్ బేగ్ కుటుంబ సభ్యులను సన్మానించి పదివేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియోర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు**

# అమరవీరుల త్యాగంతోనే దేశం సురక్షితం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆనాటి అమరవీరుల త్యాగాలతోనే దేశప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా జీవిస్తున్నారని 8వ ఆంధ్ర నావల్ విభాగం కెప్టెన్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్‌సీసీ 17(ఎ) బెటాలియన్, కాకినాడ యూనిట్ విభాగాలు సంయుక్తంగా అమరవీరుల కుటుంబాలను సన్మానించే 'విజయ్ శ్రాంఖల' కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఇందులో భాగంగా నగరానికి చెందిన అమరవీరులు గన్నర్ శామ్యూల్ బేగ్ భార్య బేగమ్, వారి కుటుంబాన్ని సన్మానించి రూ.10 వేలు చెక్కు అందజేశారు. కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లక్ష్మీ నిరంజన్ పర్యవేక్షించారు.




**గన్నర్ శామ్యూల్ భార్య బేగమ్‌ను సత్కరిస్తున్న కెప్టెన్ ఆర్.శ్రీనివాసరావు తదితరులు**

09-Dec-21 | Page 03



5

09-12-2021

# అమరవీరులను ఆదర్శంగా తీసుకోవాలి

**● ఆంధ్ర నావెల్ విభాగం కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు**



**అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు**

**భారతీనగర్, డిసెంబరు 8 :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం 17(ఎ) బీఎన్ ఎన్‌సీసీ విజయవాడ, కాకినాడ విభాగాల సంయుక్తంగా ఆంధ్రాలయోలా కళాశాలలో కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ లక్ష్మీనిరంజన్ పర్యవేక్షణలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర నావెల్ విభాగం కెప్టెన్ ఆర్. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ: అప్పటి అమరవీరుల త్యాగాలవల్లే ఇప్పుడు మన భారతదేశ ప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి త్యాగమూర్తుల కుటుంబాలను సన్మానించుకోవడం మన బాధ్యత, కర్తవ్యంగా భావించాలన్నారు. భారత దేశ పౌరులు ముఖ్యంగా ఎన్‌సీసీ సిబ్బంది ఆ త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన అమరవీరులు గన్నర్ శామ్యూల్ బేగ్ కుటుంబ సభ్యులను సన్మానించి పదివేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియోర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగంతోనే దేశం సురక్షితం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆనాటి అమరవీరుల త్యాగాలతోనే దేశప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా జీవిస్తున్నారని 8వ ఆంధ్ర నావల్ విభాగం కెప్టెన్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్‌సీసీ 17(ఎ) బెటాలియన్, కాకినాడ యూనిట్ విభాగాలు సంయుక్తంగా అమరవీరుల కుటుంబాలను సన్మానించే 'విజయ్ శ్రాంఖల' కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఇందులో భాగంగా నగరానికి చెందిన అమరవీరులు గన్నర్ శామ్యూల్ బేగ్ భార్య బేగమ్, వారి కుటుంబాన్ని సన్మానించి రూ.10 వేలు చెక్కు అందజేశారు. కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లక్ష్మీ నిరంజన్ పర్యవేక్షించారు.



**గన్నర్ శామ్యూల్ భార్య బేగమ్‌ను సత్కరిస్తున్న కెప్టెన్ ఆర్.శ్రీనివాసరావు తదితరులు**

09-Dec-21 | Page 03

* ఈనాడు 10.04.2022 *

**GANITHA, MATHEMATICS FEST : 12th & 13th April 2022**

ఈనాడు
epaper.eenadu.net

## 'గణిత-2కె22' రాష్ట్రస్థాయి పోటీలు

**కరెన్సీనగర్:** విద్యార్థుల్లో ద్విగుణీకృతమైన ఆలోచనలు వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్ అన్నారు. కళాశాల గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 12, 13 తేదీల్లో 'గణిత-2కె22' రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించిన గోడపత్రికను శనివారం ఆయన ఆవిష్కరించారు. పోటీల్లో భాగంగా క్విజ్, పత్ర సమర్పణ, సుడోకు, జ్ఞాపకశక్తి, ట్రెజర్ హంట్, కాయిన్ గేమ్, గణితంలో డ్రాయింగ్, పజిల్స్ సాధన, బృంద నృత్యాలు, చిత్ర ప్రశ్న... ఉంటాయని గణితశాస్త్ర విభాగాధిపతి, పోటీల కన్వీనర్ పరుచూరి వేణుగోపాలరావు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే పోటీలకు సమన్వయకర్తగా షేక్ సుభానీ వ్యవహరిస్తారన్నారు.

Date : 10/04/2022 EditionName : ANDHRA PRADESH PageNo : 07

* ఆంధ్రప్రభ : 12 - 04. 2022 *



# పేద విద్యార్థులకు ఉద్యోగాలు

విజయవాడ ఎడ్యుకేషన్ ఏప్రిల్ 11(ప్రభ న్యూస్): స్థానిక ఆంధ్ర లయోలా డిగ్రీ కాలేజ్ నందు అక్టోబర్ నెల నుంచి ప్రస్తుతం వరకు వివిధ కంపెనీలు హైదరాబాద్, బెంగళూర్, చెన్నై, విజయవాడ సంబంధించిన ఇన్ఫోసిస్, విప్రో, క్యాప్ జెమిని, డెలాయిట్, ఎల్ఎన్టి ఇన్ఫోటెక్, అసెంచర్, టిసిఎస్, టెక్ మహీంద్రా పేరుగాంచిన సాఫ్ట్వేర్ కంపెనీలు విద్యార్థులకు ఆన్లైన్ ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగాలకు 196 మంది నిరుపేద విద్యార్థులను ఎంపిక చేశారు. ఆంధ్ర లయోలా కళాశాల ఫైనల్ ఇయర్ బి ఎస్ సి, బి ఎ, బి బి ఎ, బీకాం కోర్సులు చదువుతున్న 194 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వాటిలో అత్యధికం, 118 మంది విద్యార్థుల రిక్రూట్మెంట్, ఇన్ఫోసిస్ బి పి ఎం లో రూ. 2.35 లక్షల వార్షిక ప్యాకేజీతో



ఉంచబడింది. మరో కంపెనీ ప్రాక్టో టెక్నాలజీస్ 6.82 లక్షల వార్షిక ప్యాకేజీతో కొంతమంది డిగ్రీ విద్యార్థులను రిక్రూట్ చేసుకుంది. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కిషోర్ అభినందిస్తూ, కెరీర్లో విజయవంతమైన వ్యక్తులుగా ఎదగాలని వారికి సూచించారు.

## అమ్మ కష్టంతో కష్టపడి చదివా



అమ్మ రోజువారి పని కష్టంగా ఉండేది, చిన్నప్పుడే నాన్న గారు లేరు, ఇంట్లో ఇలాంటి కష్టాలను చూస్తూ విద్య ను ఆంధ్ర లయోలా కాలేజ్ చదువు తున్న తరుణంలో ఉద్యోగ అవకాశాల కోసం యాజమాన్యం వల్ల ప్రాక్ట కంపెనీ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ గా ఎంపికయ్యాను 6.8 లక్షలు వార్షిక జీతం గా ఎంపికయ్యాను అన్నారు.

- వీర్ల వెంకటవాసు, థర్డ్ ఇయర్ బి ఎస్ సి, ఎంపీసీఎస్, ఆంధ్ర లయోలా కాలేజ్

## నాన్న కష్టం చూపి పట్టుదలతో..



మా నాన్నగారు నన్ను చదివించడం కోసం చిన్నపాటి కుట్టు మిషన్ ని రిపేరు చేస్తూ చదివించారు, ఆయన కష్టాన్ని చూస్తూ ఎలాగైనా ఉద్యోగం సాధించాలని ధీమాతో కాలేజీ యాజమాన్యం వారు సహకారంతో ప్రాక్ట కంపెనీ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ వార్షిక జీతం6.8 లక్షలగా ఎంపికయ్యాను అన్నారు.

కట్టా మేఘన, థర్డ్ ఇయర్ బి ఎస్ సి, కంప్యూటర్ సైన్స్, ఆంధ్ర లయోలా కాలేజ్

## ఇంట్లో తల్లిదండ్రులు పడే కష్టం చూసి చలించిపోయేదాన్ని



మా నాన్న కూరగాయలు వ్యాపారం చేసే వారు. ఆయన పడే కష్టాలు చూసి ఎలాగైనా నాన్నకు సహాయ సహకారాలు అందించాలని కాలేజీ వారి యాజమాన్యం సహాయంతో ఎల్ఎన్టి ఇన్ఫోటెక్ కంపెనీ బిజినెస్ ప్రాసెస్ మేనేజర్ వార్షిక జీతం3.5 లక్షలగా ఎంపికయ్యాను.

కె వెంకటలక్ష్మి, థర్డ్ ఇయర్ బీఎస్సీ, కంప్యూటర్ సైన్స్, ఆంధ్ర లయోలా కాలేజ్

## నాన్న రిక్షా తొక్కుతూ కష్టపడి చదివించారు



నాన్న రిక్షా తొక్కుతూ నన్ను కష్టపడి చదివించేవారు. ఆయన కష్టాలు నాకు తెలియకుండా డిగ్రీ వరకు చదివించారు. నేను ఉద్యోగం కోసం కష్టపడి చదివేదాన్ని కాలేజీ వారి సౌజన్యంతో వీడు సొల్యూషన్స్ కంపెనీలో యు ఎస్ ఐటీ రిక్రూటర్ వార్షిక జీతం2.5 లక్షలగా ఎంపికయ్యాను.

చామల రత్న ప్రియ, థర్డ్ ఇయర్ బీఎస్సీ బయోటెక్నాలజీ ఆంధ్ర లయోలా కాలేజ్

5

సాక్షి : 10-04-2022

# 12 నుంచి లయోలాలో గణిత మహోత్సవం

గుణదల (విజయవాడ తూర్పు): గణితంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి తమ కళాశాలలో గణిత-2022 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జీఏపీ కిషోర్ అన్నారు. కళాశాలలోని ఆయన కార్యాలయంలో గణిత-22 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ ఆధునిక విద్యావిధానంలో గణిత శాస్త్రానికి అధిక ప్రాధాన్యం ఉందన్నారు. గణితం పై పట్టు సాధిస్తే విద్యార్థులకు భవిష్యత్‌లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. గణితం కష్టతరమైన సబ్జెక్ట్ గా భావించడం సరికాదన్నారు. సూత్రాలను ఆధారంగా చేసుకుని గణిత సమస్యలను సునాయాసంగా పూరించవచ్చని తెలిపారు. గణితంపై ఆదరణ పెరిగే దిశగా తమ కళాశాల ప్రత్యేక కార్యకమాలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నెల 12,13 తేదీల్లో గణిత-22 పేరిట గణిత శాస్త్ర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణిత శాస్త్రం పై క్విజ్, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్, పజిల్స్ సాధన, వంటి అంశాలపై పోటీలు ఏర్పాటు చేశామన్నారు. వివిధ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి పరుచూరి వేణుగోపాల్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



**పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ తదితరులు**

సాక్షి SAKSHI TELUGU DAILY
Sun, 10 April 2022
https://epaper.sakshi.com/c/67349636

సాక్షి
10.07.2021

# గణితంపై పట్టు సాధించాలి

గుణదల (విజయవాడ తూర్పు): గణితశాస్త్రంపై పట్టు సాధిస్తే విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ అన్నారు. కళాశాల ఆవరణలో రెండు రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో గణిత శాస్త్రంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు గురువారం ముగిసింది. పలువురు అధ్యాపకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ గణితశాస్త్రంపై విద్యార్థులు మరింత అవగాహన పెంపొందించుకోవడం ద్వారా వారి భవిష్యత్ బాగుంటుందన్నారు. అధ్యాపకులు సైతం నూతన విధానాలను అనుసరించి గణితశాస్త్రంలో మెలకువలను విద్యార్థులకు తెలియచేయాలన్నారు. గణితశాస్త్రంలో వచ్చే పోకడలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సంబంధిత అంశాలపై పట్టు సాధించాలని చెప్పారు. అనంతరం గణితశాస్త్రంపై సదస్సు నిర్వహించారు.

సాక్షి Fri, 30 July 2021
https://epaper.sakshi.com/c/62136021

11.11.2021. సాక్షి + ఈనాడు

Samiksha 2021



SAKSHI 11-11-2021 Eenadu.

## విద్యతో పాటు నైపుణ్యం ఎంతో అవసరం

## విద్యార్థి దశ నుంచే ప్రణాళిక అవసరం

విద్యార్థుల బృంద నృత్యం

5

11-12-2021

# ...స్త్రవేత్తలుగా ఎదగాలి



...ర్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కల్పలత

... బోధనా పద్ధతులు అమలు చేస్తున్నామని ...రు. నాణ్యమైన విద్యా విధానం ద్వారానే విద్యా... మంచి ఫలితాలు సాధించగలరన్నారు. అనం... జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఏర్పాటు ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో 14 ఎగ్జిబిట్స్‌ను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఉప విద్యాశాఖాధికారి కె. రవికుమార్, లయోలా కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, అధ్యాపకులు ఫాదర్ మెలిక్యోర్, ఫాదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు: 13.04.2022 *

# అన్ని అంశాల మిళితమే గణితం

**కరెన్సీనగర్, న్యూస్ టుడే:** అన్ని రంగాలతో గణిత శాస్త్రం ముడిపడి ఉందని, ఆ దిశగా విద్యార్థులు జ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలని విక్రమ్ పబ్లిషర్స్ అధినేత ఆర్.ఎస్. విక్రమ్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆద్వర్యంలో రెండు రోజుల 'గణిత 2కె22' పోటీలను మంగళవారం ఉదయం ఆయన ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థిగా తన అనుభవాలను వివరిస్తూ గణిత శాస్త్ర ప్రాముఖ్యం, అవసరాలు, ఉపాధి అవకాశాలను వివరించారు. స్పెల్ బీ పోటీలో లయోలా విద్యార్థిని నిహారిక, కేబీఎన్ కళాశాల విద్యార్థి మనోజ్ఞ, గణిత రిడిల్స్ పోటీల్లో కేబీఎన్ కళాశాలకు చెందిన కృష్ణమోహన్, పవన్ రెడ్డి, సుడోకు పోటీలో ఎం.బాను(కేబీఎన్), జె.అఖిల (లయోలా) విద్యార్థులు తొలి స్థానాలను కైవసం చేసుకున్నారు. గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, సమన్వయకర్త ఫాదర్ జి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న విక్రమ్, పక్కన వేణుగోపాలరావు, ఫాదర్ కిరణ్ కుమార్ తదితరులు

# లయోలాలో గణిత మహోత్సవం

**గుణదల (విజయవాడ తూర్పు):** విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిభావంతులుగా ఎదగాలని విక్రమ్ పబ్లిషర్స్ చైర్మన్ ఎస్. విక్రమ్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ఆవరణలో గణితం-2022 పేరిట గణిత మహోత్సవ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథి విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా శ్రమించాలన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో గణిత శాస్త్రానికి ఆదరణ పెరుగుతోందని చెప్పారు. గణిత విద్యార్థులకు భవిష్యత్‌లో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే దిశగా లయోలా కళాశాల చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాల చేపట్టిన ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, స్పెల్ బీ వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి పి. గోపాల రావు, కో-ఆర్డినేటర్ ఫాదర్ జి. కిరణ్ పాల్గొన్నారు.

* సాక్షి: 13.04.2022 *

Eenadu

13-09-2021

# ప్రయత్నం.. వినూత్నం!

పఠనంతో యువతకు భవిత

**లయోలా కళాశాలలో నిర్విరామంగా పుస్తక సమీక్ష**

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

పఠనంతోనే యువతకు భవిత ఉందని తేటతెల్ల
ని. పఠనాసక్తి పెంపొందించుకుంటే భావోద్వే
సంస్కృతి సంప్రదాయాలు, ఆలోచనా దృక్పథం,
సంపత్తి, లోక విజ్ఞానం పెరుగుతాయి. సామా
ధ్యమాలతో సమయాన్ని, ఆరోగ్యాన్ని వృథా
తున్న యువతను మేల్కొలిపి ప్రస్తుత ఆధు
ంలో పుస్తకాల పఠనంపై ఆసక్తి పెంచే
లయోలా డిగ్రీ కళాశాల 8 ఏళ్ల క్రితం ఈ
చేపట్టింది. కళాశాల స్థాయిలో విద్యార్థులకు
భూషణంగా ఉన్న పుస్తకాలను హృదయాల్లో
చేసేందుకు పుస్తక సమీక్ష సంఘాన్ని ఏర్పాటు
అంతటితో ఆగకుండా దానిని అందరి
సమీక్ష చేసే బృహత్తర కార్యక్రమాన్ని ఏళ్లుగా
స్తోంది. ఇప్పటి వరకు దాదాపు 60 పుస్తకా
త ఎనిమిదేళ్లలో సమీక్ష జరపడంతో పాటు
ని ఎన్నో కళాశాలలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## ప్రయత్నం..

పై దశకంలో కళాశాలలో చదివే విద్యార్థుల్లో క్రమం
డా గ్రంథాలయానికి వెళ్లాలని, పాఠ్యాంశాలతో
ఇతర రంగాల పుస్తకాలు చదవాలనే నియమం
ప్రతి విద్యార్థి నెలలో కొన్ని పుస్తకాలను ఇంటికి
చదివి తిరిగి ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టారు.
కళ్లు పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలనే
వారు. దీంతో యాజమాన్యానికి అనుకున్న
నెరవేరలేదు. కళాశాల గ్రంథాలయాధికారి ప్రసా
భౌతిక శాఖ సీనియర్ అధ్యాపకుడు డాక్టర్
శ్రీకుమార్ మరికొంత మంది ఆలోచనల రూపమే
సమీక్ష విధానం. దీనికి యాజమాన్యం చేయూతని
కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెద్ది
సుబ్బరామయ్య చేతుల మీదుగా మొదటి పుస్తక
2014 ఆగస్టు 22న ప్రారంభమైంది.



గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

## సమీక్ష సంఘం పని తీరు..

సంఘంలో ఎంపిక చేసిన పుస్తకాలను పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు తొలుత ఎంచుకుంటారు. వీరికి కళాశాల అధ్యాపకుల్లో ఒకరు మెంటర్‌గా వ్యవహరిస్తారు. పుస్తక సమీక్ష చేసే విద్యార్థి ఒక సంక్షిప్త వ్యాసం రాయాల్సి ఉంటుంది. సమీక్ష జరిగే రోజున అర గంట పాటు పుస్తకానికి సంబంధించిన సమాచారాన్ని తులనాత్మక దృష్టితో అందించాలి. విద్యార్థి తల్లిదండ్రులు, గురువుల సమక్షంలో సన్మానం, ప్రశంసా పత్రాన్ని అందిస్తున్నారు. ఇక్కడ పుస్తక సమీక్షలు చేసిన కల్యాణ్, సాయిబాబు, గంగా శ్రావణి, సబీరాలు జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో రాణించగా.. దివ్య, పి.టి.పార్కర్‌లు రచయితలుగా మారి పుస్తకాలను రచించి ఆవిష్కరించారు. పుస్తక సమీక్ష చేసే విద్యార్థులు వేదికలపై అనర్గళంగా అర గంట మాట్లాడే అవకాశాన్ని ఇస్తున్నారు. వారిలో భయం, బెరుకూ పోతాయి. నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల, హిందీ భాషల్లో జరుగుతున్న పుస్తక సమీక్షను విదేశీ భాషలకు విస్తరించాలి. ఈ ఏడాది మొత్తం 9 మంది విద్యార్థులచే పుస్తక సమీక్ష జరగ్గా వారందరికీ ధ్రువపత్రాలు, ప్రశంసా పత్రాలను సంఘం అందించింది.



సమీక్ష చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసిన సంఘ ప్రతినిధులు

## పుస్తకంలోనే సర్వం



హాస్టల్‌లో ఉండి లయోలాలో బీకామ్ కంప్యూటర్స్ చేశా. ప్రస్తుతం ఐసెట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం అవుతున్నా. ఎంబీఏ చేయాలనుకుంటున్నా. 5వ తరగతి నుంచి పుస్తకాలు చదవడం బాగా ఇష్టం. అబ్దుల్ కలాం, భగత్ సింగ్, మహాత్మాగాంధీల స్ఫూర్తితో ఇప్పటి వరకు 50 పుస్తకాలు చదివా. పుస్తకాలు జీవితంలో భాగమని నమ్మేవాణ్ని. సమాజంలో ఎలా మెలగాలి, జీవితాన్ని ఏవిధంగా తీర్చిదిద్దాలి, లక్ష్యాలు ఎలా నెరవేర్చాలి తెలుసుకున్నా. అధ్యాపకుడ్ని కావాలని అనుకుంటున్నా. – వెంకటేష్(బీకాం కంప్యూటర్, మాచర్ల)

## ఆత్మ పరిశీలన



మాది తెనాలి, గుంటూరు జిల్లా. లయోల కళాశాల బీఏ సాహిత్యం చదివా. జాతీయ స్థాయిలో ప్రవేశపరీక్ష రాయడంతో షిల్లాంగ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.సాహిత్యం సీటు వచ్చింది. చిన్నతనం నుంచి పుస్తక పఠనం అంటే ఇష్టం. అదే స్ఫూర్తితో ఈ కళాశాలలో రెండు పుస్తకాలను సమీక్ష చేశా. శశి థరూర్ రచించిన 'భారత దేశంలో బ్రిటిష్ పాలన, చీకటి రాజ్యం' సమీక్ష జరిపా. ఒక పుస్తకాన్ని మనసు కేంద్రీకరించి పూర్తిగా చదివితే మనలోని మరో వ్యక్తి బయటకు వస్తాడని గ్రహించా. ఆత్మ పరిశీలన, భాషపై పట్టు, ధైర్యం, తెగింపు, లక్ష్యం...ఇలా అన్నీ సంక్రమిస్తాయి. ఇదే స్ఫూర్తితో 'షద్రుచులు' కథా సంపుటిని రచించి కళాశాలలోనే ఆవిష్కరించా.

– పి.టి.పార్కర్(ఎం.ఎ.సాహిత్యం, షిల్లాంగ్ విశ్వవిద్యాలయం)

## ధైర్యంతోనే ఇంటర్వ్యూల్లో ఎంపికయ్యా..



నేను లయోలాలో బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ డిగ్రీ చదువుతున్నా. మేము గుణదల విజయనగర్ కాలనీ ఉంటున్నా.. చిన్నతనం నుంచి పుస్తకాలంటే ఇష్టం. అబ్దుల్ కలాం వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకం నాలో స్ఫూర్తి ఇచ్చింది. ఈ ఏడాది మార్చిలో అనితా దేశాయ్ రచించిన 'ఫైర్ ఆన్ ది మౌంటెయిన్', హరిందర్ సిక్కా రచించిన 'కాలింగ్ సెహమత్' పుస్తకాలను సమీక్షించా. పుస్తక పఠనంతోనే ఈ ఏడాది మార్చిలో జరిగిన కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాన్ని సంపాదించా. సమీక్ష చేసిన సమయంలో వేదికపై మాట్లాడే తీరు, పుస్తక జ్ఞానంతోనే ఉద్యోగాన్ని పొందా.

– సాయి సుష్మ (బీఎస్సీ ఎలక్ట్రానిక్స్)

## పాఠ్యాంశాలు చదవడం తేలిక



ఇంజినీరింగ్‌ను భీమవరం విష్ణు కళాశాలలో పూర్తి చేశా. ప్రవేశపరీక్షలో ఎంబీఏ విజయవాడ లయోల కళాశాల వచ్చింది. హాస్టల్ ఉంటూ చదువుకుంటున్నా. పుస్తక పఠనంపై మక్కువతో 'ప్యాలెస్ ఆఫ్ ఇల్యూజన్స్' సమీక్ష చేశా. వంద మంది మధ్యలో మాట్లాడే అవకాశం లభించింది. ఆంగ్ల భాషపై పట్టు, వ్యాకరణం, పాఠ్యాంశాల పుస్తకాలు చదవడం తేలికగా అలవర్చుకున్నా. పేరున్న నాయకుల ఆటో బయోగ్రఫీ పుస్తకాలు చదువుతున్నా. పుస్తక పఠనంతోనే వ్యక్తిత్వ వికాసం అలవడుతుంది.

– మనీషా (ఎంబీఏ, తణుకు)

* సాక్షి: 13.12.2021 *

# బాక్సింగ్‌లో ఓవరాల్ చాంపియన్ 'లయోలా'



ఓవరాల్ చాంపియన్ ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో ఆంధ్రా లయోల కళాశాల క్రీడాకారులు సత్తా చాటారు. వయసుల వారీ వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్నారు. విజేతలకు ద్రోణాచార్య అవార్డు గ్రహీత, సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు ఐ. వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయోల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్, వైస్ ప్రిన్సిపాల్ రాయప్ప, బాక్సింగ్ కోచ్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

**ఉమెన్ హ్యాండ్ బాల్ చాంపియన్ 'కేబీఎన్'**

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): కృష్ణా విశ్వవిద్యాలయం హ్యాండ్‌బాల్ (ఉమెన్) టోర్నమెంట్ చాంపియన్‌గా కేబీఎన్ కళాశాల నిలిచింది. కృష్ణా వర్సిటీ హ్యాండ్‌బాల్ (ఉమెన్) టోర్నమెంట్ కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఆ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. టోర్నమెంట్‌ను కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు ప్రారంభించారు. పోటీల్లో కేబీఎన్ కళాశాల చాంపియన్‌గా నిలవగా.. సిద్ధార్థ మహిళా కళాశాల ద్వితీయ, మారిస్‌స్టెల్లా కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ తదితరులు మాట్లాడారు.

# పురుషుల బాక్సింగ్ ట్రోఫీ లయోలా కైవసం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయం పురుషుల అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో ఆతిథ్య జట్టు 44 పాయింట్లతో టీమ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. కేబీఎన్ కళాశాల జట్టు 24 పాయింట్లతో ద్వితీయ, ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు ఎనిమిది పాయింట్లతో తృతీయ స్థానాల్లో నిలిచాయని టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి, కళాశాల వ్యాయామ విద్యా అధ్యాపకుడు జేపీ నాగేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ద్రోణాచార్య అవార్డీ ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు, టీమ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలను బహుకరించారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఫాదర్ జీఏపీ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, బాక్సింగ్ శిక్షకుడు రాజు పాల్గొన్నారు.



ఆంధ్రా లయోలా జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ద్రోణాచార్య అవార్డీ వెంకటేశ్వరరావు

THE HINDU 16-11-2021

# Book exhibition to mark National Library Week

STAFF REPORTER
VIJAYAWADA

As part of the 54th National Library Week celebrations, a book exhibition was inaugurated by Krishna district Joint Collector K. Mohan Kumar at the Tagore Memorial Library in the city. The exhibition was organised by the Krishna District Library Association (KDLA).

Later, essay writing competitions were held for students in junior and senior categories.

Philanthropist Lanka Surya Narayana, known for establishing a library with 1.25 lakh books, inaugurated the book exhibition on the theme 'Azadi ka Amrit Mahotsav' at Fr. Gordon Library of Andhra Loyola College. The exhibition showcased rare books based on freedom fighters. Mathematician Srinivasa Ramanujan's 'Unpublished Papers' was exhibited.

ఆంధ్రప్రభ 16-11-2021

# పుస్తక పఠనంతో బంగారు భవిత

## లైబ్రేరియన్ లంకా సూర్యనారాయణ



గుణదల, నవంబర్ 15 (ప్రభ న్యూస్) : పుస్తక పఠనంతో బంగారు భవిత సొంతం అవుతుందని గుంటూరు అన్నమయ్య గ్రంధాలయం లబ్రెరియన్ లంకా సూర్యనారాయణ పేర్కొన్నారు.సోమవారం జాతీయ పుస్తక వారొత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల ఫాదర్ గోర్డెన్ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు మనిషిని పరిపూర్ణుడిగా మార్చగలదని, మనిషిలోని మానవత్వవిలువలు పరిమళింప చేయగలదని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఫా॥ డా॥ బి.ఎ.పి. కిశోర్, ఎస్.జె., మాట్లాడుతూ దేశ స్వాతంత్రియ సమరయోదులు, సత్యం ఆహింస అనే రెండు అయుధాలతో దేశ స్వతంత్రం సాధించారని అన్నారు. ప్రత్యేక అతిధి కె. శివ ప్రసాద్, మాట్లాడుతూ ఏకాంతాన్ని, అసూయ ద్వేషాలను తరిమే ఆయుధమే పుస్తకం అని, లొయోల పుస్తక ప్రదర్శనలో అరుదైన స్వీయా దస్తూరితో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త రామానుజం అముద్రిత పరిశోధన పత్రాలు, ప్రపంచ ప్రఖ్యాత రవివర్మ చిత్రాలు, తాళపత్రాలు,అరుదైన ప్రఖ్యాత మ్యూజియం విశేషాలు పుస్తక రూపంలో చూడవచ్చన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫా.రాయప్ప, కళాశాల లైబ్రెరియన్ డాక్టర్ జి ఎ ప్రసాదరావు, టి. రోజామణి, డాక్టర్ ఎన్ ఎ ఫ్రాన్సిస్ జెవియర్, ఫాదర్ అంతోని, డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, ఫాదర్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 16-11-2021

# లయోలాలో జాతీయ పుస్తక వారోత్సవాలు

విజయవాడ కల్చరల్, నవంబరు 15 : జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఫాదర్ గోర్డెన్ లైబ్రరీ ఆంధ్ర లయోల కళాశాల సెమినారు హాలులో పుస్తక ప్రదర్శనను, గుంటూరు అన్నమయ్య గ్రంథాలయం లైబ్రేరియన్, లంకా సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన ప్రత్యేకంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ అంశంపై ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. చదువు మనిషిని పరిపూర్ణుడిగా మార్చగలదని, మానవత్వ విలువలు పరిమళించగలదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ బి.ఎ.పి.కిషోర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సత్యం అహింస అనే రెండు ఆయుధాలతో స్వాతంత్రం సాధించారన్నారు. కె.శివప్రసాద్ మాట్లాడుతూ ఏకాంతం, అసూయ, ద్వేషాలను తరిమే ఆయుధ పుస్తకమేనని, లయోల పుస్తక ప్రదర్శనలో అరుదైన స్వీయ దస్తూరితో ప్రఖ్యాత రవివర్మ చిత్రాలు, తాళపత్రాలు, అరుదైన ప్రఖ్యాత మ్యూజియం విశేషాలు పుస్తక రూపంలో చూడవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాయప్ప, ఎస్.జె. ఆంధ్ర లయోల కళాశాల లైబ్రెరీయన్ డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, పి.జి. లైబ్రెరీయన్ టి.రోజామణి, డాక్టర్ ఎన్.ఎ.ఫ్రాన్సిస్ జెవియర్ ఫాదర్ పి.ఆంతోని ఎస్.జె, పుస్తక సమీక్ష సంఘం కో-ఆర్డినేటర్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, ఫాదర్ ఎస్.రాజు, ఎస్.జె, వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

16-11-2021

# పుస్తక పఠనంతో మనిషికి పరిపూర్ణత

**కరెన్సీనగర్, న్యూస్ టుడే:** పుస్తక పఠనంతో మానవత్వ విలువలు పెరుగుతాయని గుంటూరు అన్నమయ్య గ్రంథాలయం లైబ్రేరియన్ లంకా సూర్య నారాయణ అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రా లయోల కళాశాల ఫాదర్ గొర్డైన్ లైబ్రరీలో సోమవారం పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన సూర్యనారాయణ మాట్లాడుతూ మనిషి పరిపూర్ణుడుగా ఎదగడానికి పుస్తకాలు దోహదపడతాయన్నారు. కె.శివప్రసాద్, ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాజు, పుస్తక సమీక్ష సమన్వయకర్త తుమ్మల శ్రీకుమార్, ఫ్రాన్సిస్ జేవియర్, ఆంథోనీ, రోజామణి పాల్గొన్నారు. తొలుత ఫాదర్ గొర్డైన్ చిత్రపటానికి అతిథులు నివాళులర్పించారు. ప్రదర్శనలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త రామానుజమ్ స్వీయ దస్తూరితో అముద్రిత పరిశోధన పత్రాలు, రవివర్మ చిత్రాలు, తాళపత్రాలు, ప్రఖ్యాత మ్యూజియం విశేషాల పుస్తకాలు ఆకట్టుకున్నాయి. లక్షకు పైగా పుస్తకాలను ప్రదర్శనలో ఉంచామని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శించవచ్చని గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు తెలిపారు.



ప్రదర్శన ప్రారంభిస్తున్న సూర్యనారాయణ, కళాశాల ప్రతినిధులు

# పుస్తక పఠనంతో జ్ఞాన సముపార్జన

గుణదల (విజయవాడ తూర్పు): పుస్తక పఠనంతో జ్ఞానం సముపార్జించవచ్చని ప్రముఖ సామాజిక వేత్త లంకా సూర్యనారాయణ తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలోని గార్డెన్ లైబ్రరీలో సోమవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ పుస్తక పఠనానికి వయసుతో సంబంధం లేదన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని కోరారు. ఏ పుస్తకమైనా మన మస్తిష్కానికి పదును పెడుతుందని చెప్పారు. విద్యార్థులు పుస్తకాలనే తమ స్నేహితులుగా భావించాలని సూచించారు. కేవలం మార్కులే పరమావధిగా పాఠ్యాంశాలను వల్లెవేయటం మానుకోవాలని పేర్కొన్నారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా మహనీయుల జీవిత చరిత్రలు ఆకళింపు చేసుకోవాలని కోరారు. అప్పుడే జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేసే ప్రోత్సాహం లభిస్తుందన్నారు. అనంతరం లైబ్రరీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తకాలను పరిశీలించారు. పోస్టల్ అధికారి కె. శివప్రసాద్, లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, అధ్యాపకులు సహాయ భాస్కరన్, శామ్యూల్ దయాకర్, లైబ్రేరియన్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన లంకా సూర్యనారాయణ, ఫాదర్ కిషోర్ తదితరులు

16.11.2021

* విశాలాంధ్ర: 16.11.2021 *

# లయోలాలో జాతీయ పుస్తక వారోత్సవాలు



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆంధ్రాలయోలా కళాశాలలో సోమవారం పుస్తక ప్రదర్శన, సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన గుంటూరు అన్నమయ్య గ్రంధాలయ లైబ్రేరియన్ లంకా సూర్యనారాయణ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూయ విద్య స్వదేశీ, విదేశాల్లో ఎక్కడ పూర్తిచేసినా మనిషిని పరిపూర్ణుని చేయుగలదన్నారు. మనిషిలోని మానవత్వ విలువలు పరిమిళించేలా చేయగలదన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్‌జే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఏపి కిశోర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోదులు, సత్యం అహింస అనే రెండు ఆయుధాలతో దేశ స్వతంత్ర్యం సాదించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిదిగా పాల్గొన్న కే శివప్రసాద్ మాట్లాడుతూ ఏకాంతాన్ని అసూయ దేషాలను తరిమే ఆయుధమే పుస్తకమని అన్నారు. జెఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాయప్ప మాట్లాడుతూ ఆంగ్ల మాద్యమంలో పుస్తక పఠనం ఉన్నత స్థితికి తీసుకొని వెళ్లి, సమాజంలో అందరినీ మార్చగల శక్తి సాదించవచ్చున్నారు. ఆంధ్రలయోలా కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జీవి ప్రసాదరావు, పిజి లైబ్రేరియన్ టి రోజారమణి, డాక్టర్ ఎన్‌ఏ ఫ్రాన్సిస్ జేవీయర్, ఫాదర్ పి అంతోని, కో ఆర్డినేటర్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, పీజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

1. National Seminar 17.01.2022 & 18.01.2022



డిజిటల్ బోధనలో మార్పులు అవసరం

[illegible]

* ఈనాడు : 17-01-2022 *



సామాజిక స్పృహతోనే విద్యా వికాసం

[illegible]



ఈనాడు నగర, జిల్లా వార్తలు

**17, 18 తేదీల్లో జాతీయ ఆంగ్ల సదస్సు**

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'ట్రెండ్స్, ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అంశంపై ఈ నెల 17, 18 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంగ్ల విభాగాధిపతి ఎస్.రంగబాబు తెలిపారు. ఈ సదస్సుకు నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కరుణ ముఖ్యఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేస్తారని, దేశవ్యాప్తంగా 30 పరిశోధన పత్రాలు ఇప్పటికే వచ్చాయన్నారు. ఇంకా పత్రసమర్పణ, పుస్తక ఆవిష్కరణ, కవితా పఠనం ఉంటాయని సదస్సు కార్యనిర్వాహణ సభ్యులు డాక్టర్ బి.రాజు పేర్కొన్నారు.

4. Global English Fest , 11.04.2022

* ఈనాడు 17.07.2021 *

## 2021-2022

1. One-week Online FDP, 17.07.2021 to 23.07.2021

### ముగిసిన జాతీయ కార్యశాల

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు బోధన పద్ధతులు, సరళిని మార్చుకోవాలని ఆంధ్రా లయోల కళాశాల ఈఎల్‌టీ డైరెక్టర్ డాక్టర్ బొల్లవరపు రాజు అన్నారు. గత వారం రోజులుగా కళాశాలలో ఆంగ్ల భాష విభాగం ఆధ్వర్యంలో పాఠ్య ప్రణాళిక అభివృద్ధిపై నిర్వహించిన ఆన్‌లైన్ కార్యశాల శుక్రవారంతో ముగిసింది. కరోనా కష్ట సమయంలో అధ్యాపకులు నిరంతర విద్య అభ్యసనంలో భాగంగా టెక్నాలజీ, మాస్టర్ లాంగ్వేజ్, లిటరేచర్ టీచింగ్, ఇవాల్యువేషన్ అంశంపై దేశంలోని పలు విశ్వవిద్యాలయాల నుంచి విశిష్ట ఆచార్యులు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజు, ఆంగ్ల శాఖ అధిపతి రంగాబాబు, ప్రవీణ్, శుభ పాల్గొన్నారు.

ఈనాడు: 18/04/2022 *

# మంచినీరు అనుకుని యాసిడ్ తాగిన యువకుడు

- వ్యాపారి నిర్లక్ష్యంతో ఆసుపత్రిపాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చైతన్య

ఎనికేపాడు(రామవరప్పాడు), న్యూస్‌టుడే: వ్యాపారి నిర్లక్ష్యంతో మంచినీరు అనుకుని యాసిడ్ తాగిన ఓ యువకుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. విజయవాడ నగరంలోని ఎనికేపాడులో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణాజిల్లా నాగాయలంకకు చెందిన కోసూరు చైతన్య.. విజయవాడ లయోలా కళాశాలలో ఏవియేషన్ విభాగంలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి కేసరపల్లిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈ నెల 14న చైతన్య.. ఎనికేపాడులో ఉన్న తన స్నేహితుల గదికి వచ్చాడు. సమీపంలో ఉన్న కూల్‌డ్రింక్ షాపునకు వెళ్లి మంచినీరు సీసా అడుగగా.. ఫ్రిజ్‌లో ఉంది తీసుకోమని వ్యాపారి తెలిపారు. దీంతో చైతన్య.. ఫ్రిజ్‌లో మంచినీరు సీసా పక్కనే ఉన్న యాసిడ్ సీసాను తీసుకుని తాగాడు. మంచినీటి సీసా వలే యాసిడ్ సీసా ఉండటంతో గమనించలేదు. వెంటనే వాంతులు చేసుకోవడంతో స్నేహితులు అతనిని సమీపంలో ఉన్న క్లినిక్‌కి తీసుకెళ్లారు. అక్కడ యాసిడ్ తాగినట్లు ధ్రువీకరించి మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పినప్పటికీ అవయవాలపై ప్రభావం చూపింది. ప్రస్తుతం చైతన్య ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో లయోలా కళాశాల యాజమాన్యం చికిత్సకు అవసరమైన ఖర్చులను భరించడానికి ముందుకొచ్చింది. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రావి సురేష్‌రెడ్డి తెలిపారు.

# Student accidentally drinks acid for water

**EXPRESS NEWS SERVICE**
@ Vijayawada

POLICE have constituted a special team to ascertain facts after a third year degree student consumed acid instead of drinking water on April 14.

Kosuru Chaitanya, a third year degree student was admitted to ICU at a private hospital in the city after he drank acid.

The shocking incident took place at Enikepadu in Vijayawada on April 14. However, it came to light on Saturday after the Andhra Loyola College management started collecting funds for Chaitanya's treatment.

ACP Khadar Basha said that Chaitanya along with his friends was attending an internship programme at Vijayawada International Airport. On April 14, Chaitanya along with his friends played volleyball in a vacant land at Enikepadu. After completing the game, he went to a nearby shop in the locality and purchased a mineral water bottle.

There, the shopkeeper kept a water bottle filled with acid in the refrigerator. To quench his thirst, Chaitanya accidentally consumed acid instead of drinking water.

> **We have recorded statements of Chaitanya and his parents and friends about the incident. A case was registered. An investigation is on**
>
> Khadar Basha, ACP

He complained of vomiting and his parents rushed him to a private hospital for treatment. A team of police personnel reached the spot and gathered evidence from the locals about the shopkeeper.

Dr Anusha, who is treating Chaitanya said that his health condition is critical.

"We have performed all required tests, including endoscopy and found his intestinal organs were damaged. Currently, we are offering fluids to him through a pipe fixed to his nose as he was unable to consume through his mouth," she said.

THE NEW INDIAN EXPRESS * 18/04/2022 *

సాక్షి : 18/04/2022

# మంచి నీళ్లనుకుని యాసిడ్ తాగిన విద్యార్థి

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైనం**



చైతన్య (ఫైల్)

రామవరప్పాడు (గన్నవరం): ఓ డిగ్రీ విద్యార్థి మంచినీళ్లని అనుకుని ఫ్రిజ్‌లో ఉన్న యాసిడ్ తాగి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన విజయవాడరూరల్ మండలం ఎనికేపాడులో ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. నాగాయలంకలో కోసూరి రామాంజనేయులు, రామతులసి దంపతులు నివసిస్తున్నారు. వారి కుమారులు చైతన్య, సతీష్. రామాంజనేయులు నాగాయలంక పంచాయతీ కార్యాలయం పక్కన బడ్డీకొట్టులో చెప్పుల షాపు నిర్వహిస్తూ కుమారులను చదివిస్తున్నారు. విజయవాడ లయోల కళాశాల ఏవియేషన్ విభాగంలో చైతన్య డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇంటర్‌షిప్ నిమిత్తం తోటి విద్యార్థులతో కలిసి కేసరపల్లిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈ నెల 14వ తేదీన స్నేహితులతో కలిసి వాలీబాల్ ఆడేందుకు చైతన్య ఎనికేపాడు వచ్చాడు. ఆట ముగిశాక దాహం తీర్చుకునేందుకు సమీపంలోని ఓ ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్‌కు వెళ్లాడు. మంచినీళ్ల బాటిల్ కావాలని అడిగారు. దుకాణం యజమాని ఫ్రిజ్‌లో ఉన్న బాటిల్ తీసుకోవాలని సూచించాడు. అయితే ఆ ఫ్రిజ్‌లో పొరపాటున యాసిడ్ బాటిల్ కూడా ఉంది. కూలింగ్‌తో ఉన్న ఆ యాసిడ్ బాటిల్‌ను వాటర్‌బాటిల్ అనుకుని చైతన్య దానిని తీసుకుని తాగాడు. వెంటనే నురగలు కక్కుకుంటూ వాంతి చేసుకోవడంతో స్నేహితులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరంలో మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర అస్వస్థతకు గురైన చైతన్య ప్రస్తుతం ఆ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారం అందుకున్న విజయవాడ పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**న్యాయం కోసం తల్లిదండ్రుల వినతి**

మరి కొన్ని నెలల్లో చదువు పూర్తి చేసుకుని ఉద్యోగం చేసి తమకు అండగా ఉంటాడనుకున్న కుమారుడు దుకాణదారుడి నిర్లక్ష్యం కారణంగా మృత్యువుతో పోరాడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని రామతులసి, రామాంజనేయులు దంపతులు వేడుకుంటున్నారు. ఇప్పటికే రూ.లక్షకు పైగా ఖర్చుచేసి వైద్యం చేయించామని పేర్కొన్నారు. యాసిడ్ తాగడంతో లోపల అవయవాలు దెబ్బతిన్నాయని, శస్త్ర చికిత్స చేయాల్సివస్తే రూ.లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు చెబుతున్నారని వివరించారు. అయితే తమకు అంత ఖర్చు భరించే పరిస్థితి లేదని వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# వాటర్ బాటిల్ అడిగితే... యాసిడ్ బాటిల్ ఇచ్చాడు

**విద్యార్థి పరిస్థితి విషమం**

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిర్లక్ష్యం ఖరీదు ఎలా ఉంటుందని చెప్పే ఘటన ఇది. మండే ఎండలో గొంతు ఎండిపోతుందని, వాటర్ బాటిల్ కొని నీళ్లు తాగుదాం అనుకోవడమే ఆ యువకుడి పాపమైంది. ఆ వ్యాపారి పొరపాటుకి విద్యార్థి ప్రాణాలతో పోరాడుతున్నాడు. వివరాల్లోకి వెళ్లితే ఎనికేపాడుకు చెందిన కే.చైతన్య ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం స్థానిక ఎనికేపాడులో స్నేహితులతో కలిసి ఆదివారం వాలీబాల్ అడుకొని మంచినీళ్లు తాగేందుకు అను కూల్‌డ్రింక్స్ జనరల్ స్టోర్స్‌లో వాటర్ బాటీల్ కొనుగోలు చేశారు. దాహంతో ఉన్న విద్యార్థి వెంటనే తాగేశారు. మంటపుట్టడంతో వెంటనే బాటిల్‌ను చూసుకోగా, అది యాసిడ్ బాటిల్ అని తేలింది. అస్వస్థతకు గురైన విద్యార్థిని స్థానికులు వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

* విశాలాంధ్ర : 18/04/2022 *

# STUDENT DRINKS ACID BY MISTAKE, HOSPITALISED

DC CORRESPONDENT
VIJAYAWADA, APRIL 17

Third-year degree student Kosuru Chaitanya suffered serious internal injuries after inadvertently consuming acid — and is undergoing treatment at Harini hospital in Suryarao Pet.

According to Patamata police, Chaitanya purchased a bottle of water from a roadside shop in Enikepadu on the outskirts of Vijayawada on April 14.

The shop owner mistakenly picked and gave the student an acid bottle.

Unaware of the mix-up, the student opened the lid of the bottle and drank a bit of the acid. His internal organs were damaged, doctors at the Harini hospital said.

Chaitanya is a student of Andhra Loyola College and pursuing a third-year aviation course.

The college principal has requested the fellow students to contribute their mite for the treatment.

DECCAN CHRONICLE
* 18/04/2022 *

## College launches fund collection

▶ From P 1

The college management has launched a fund collection drive to help Chaitanya's parents in meeting the hospital costs. Patamata police have registered a case.

THE TIMES of INDIA
* 18/04/2022 *

* ఈనాడు: 14/04/2022 *

# ఆధునిక గణితానికి ఉజ్వల భవిత

**కరెన్నీనగర్, న్యూస్‌టుడే :** ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో గణితానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని మలేషియా జెనోవాసి విశ్వవిద్యాలయ సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రత్నాకర్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల 'గణిత 2కె22' పోటీలు బుధవారంతో ముగిశాయి. గణితశాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, సమన్వయకర్త కిరణ్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

5

* ఆంధ్ర జ్యోతి : 18/04/2022 *

# యాసిడ్ సీసా ఫ్రిజ్‌లో ఎలా?

- మంచినీరనుకుని యాసిడ్ తాగిన విద్యార్థి ఆరోగ్యం విషమం
- సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించిన పోలీసులు
- స్పష్టత లేకపోవడంతో మరోకోణంలో దర్యాప్తు



విజయవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో దూరంగా ఉండాల్సిన యాసిడ్ సీసా ఫ్రిజ్‌లోకి చేరడమే లయోలా కళాశాల విద్యార్థి ప్రాణాల మీదకు తెచ్చింది. ఆ సీసా ఫ్రిజ్‌లోకి ఎందుకొచ్చిందనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. నీళ్ల అనుకుని యాసిడ్ తాగి చైతన్య అనే విద్యార్థి ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన చైతన్య ఆంధ్ర లయోలా కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం చైతన్య వాలీబాల్ ఆడుకోవడానికి ఎనికేపాడు వచ్చాడు. ఆట పూర్తయిన తర్వాత గ్రౌండ్ నుంచి స్నేహితుడి బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలో దాహం తీర్చుకోవడానికి మంచినీళ్ల సీసా కొనుగోలు చేద్దామని ఓ దుకాణం వద్ద ఆగాడు. నిర్వాహకురాలు అనురాధ భర్త లారీ డ్రైవర్. ఆ ఇంట్లో వాహనాల బ్యాటరీల్లో ఉపయోగించే యాసిడ్ ఉంది. దానిని ఆమె ఒక సీసాలో పోసి ఫ్రిజ్‌లో పెట్టింది. చైతన్య వాటర్ బాటిల్ అడిగితే ఫ్రిజ్‌లో నుంచి తీసుకోమని చెప్పానని, అతడు వాటర్ బాటిల్ అనుకుని యాసిడ్ సీసా తీసుకుని తాగి ఉంటాడని ఆమె చెబుతోంది. సీసాను ఫ్రిజ్‌లో నుంచి తీసి అనురాధే ఇచ్చిందని చైతన్య తల్లిదండ్రులు చెబుతున్నారు. అసలు ఆ రోజు ఏమి జరిగిందో తెలుసుకునేందుకు పటమట పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించారు. ఫుటేజీల్లో స్పష్టత లేకపోవడం సమస్యగా మారింది. లయోల్లా కళాశాల యాజమాన్యం మాత్రం చైతన్యకు వాటర్ బాటిల్ ఇచ్చిన వ్యక్తి పరారీలో ఉన్నాడని నోటీసు బోర్డులో పెట్టింది. ఇప్పుడు ఈ కేసులో అనురాధ కీలకంగా మారింది. ఆమె యాసిడ్ సీసాను ఫ్రిజ్‌లో ఎందుకు పెట్టిందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆమె భర్త లారీడ్రైవర్ కావడంతో అందులో ఉపయోగించే బ్యాటరీల్లోని యాసిడ్‌ను ఇంటికి తీసుకొచ్చి ఉంటాడని భావిస్తున్నారు. అయితే ఇది హానికరమైనది అయినందున ఇంట్లో ఎక్కడో ఒక మూల దూరంగా పెడతారు. అనురాధ దానిని మంచినీళ్ల సీసాలో పోసి ఫ్రిజ్‌లో ఎందుకు పెట్టిందనే విషయం సందేహాలకు తావిస్తోంది. ఆమె అవగాహన లేక అలా చేసిందా? లేక మరో కోణం ఏమైనా ఉందా? అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# Student consumes acid mistaking it for water

STAFF REPORTER
VIJAYAWADA

A degree student suffered burns after he consumed acid mistaking it for water, in Vijayawada on Saturday.

Sources said Chaitanya, a degree first year student in Andhra Loyola College, went to buy a water bottle. The shopkeeper reportedly gave an acid bottle by mistake. His classmates rushed him to a hospital when, after gulping acid, he screamed for help. Chaitanya is undergoing treatment and his condition is said to be stable.

* THE HINDU: 18/04/2022 *

# DEPARTMENT OF STATISTICS

## Paper Clips

19-04-2022 ఈనాడు

**19-20, April, 2022**

### లయోలాలో నేడు, రేపు 'సాంఖ్య-2022' పోటీలు

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: [illegible]



# DEPARTMENT OF STATISTICS

## Paper Clips

19-04-2022 ఈనాడు

**19-20, April, 2022**

### లయోలాలో నేడు, రేపు 'సాంఖ్య-2022' పోటీలు

[illegible]



* ఈనాడు · 19.11.2021 *



పుస్తక సమీక్ష చేసిన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ కిశోర్ తదితరులు

## కర్షక, కార్మికుల గొంతుక 'మహాప్రస్థానం'

కరెన్సీనగర్: సాహిత్యంలో సామాన్యుని జీవన విధానాన్ని, కర్షక, కార్మిక వర్గాల శ్రామిక జీవన సౌందర్యాన్ని, వారి గొంతుకను ఆవిష్కరించి పాఠకుని ముందుకు చేర్చిన రచనే మహాప్రస్థానమని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్ అన్నారు. కళాశాల పుస్తక సమీక్ష ఆధ్వర్యంలో గురువారం శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం పుస్తకంపై బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎ.ఎస్.ప్రసన్న బాబు సమీక్ష చేశారు. కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి డాక్టర్ జీఏ ప్రసాదరావు, సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, నాగేంద్రప్రసాద్, ప్రవీణ్, చందన కావ్య పాల్గొన్నారు.

## లయోలాలో 'పుస్తక సమీక్షా'



గుణదల, నవంబర్ 18(ప్రభన్యూస్): ఆంధ్ర లయోల కళాశాలలో పుస్తకసమీక్షసంఘం ఆధ్వర్యంలో " మహాప్రస్థానం" శ్రీరంగం శ్రీనివాసరావు రచించిన పుస్తక సమీక్షా కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ టి. శ్రీకుమార్ ఆధ్వర్యాన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫాదర్ డాక్టర్ జి.ఎపి కిశోర్ ఎస్ జె. ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా విచ్చేసి సాహిత్యంలో సామాన్యుని జీవన విధానాన్ని, కర్షక, కార్మిక వర్గాల శ్రామిక జీవన సౌందర్యాన్ని , అనాథుల , అశాంతుల జీవితాలలోని చీకటిని, భిక్షువర్షీయుల అసహాయతను చిత్రిస్తూ ఆ మధుర దిగంబర సాహిత్యాన్ని పాఠకుని ముంధుకు చేర్చిన రచన మహాప్రస్థానం . పుస్తక పఠన ఉద్యామాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నందుకు అభినందించారు. డాక్టర్ కె. జోబ్ సుదర్శన్ ఈ పుస్తకానికి మెంటర్ గా వ్యవహరించారు. శ్రీశ్రీ వంటి రచయిత ఒకానొక సందర్భంగా జయశ్రీ అనే పత్రికలో ఎమర్ జన్సి సమయాన్ని సమర్థించటం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఈ పుస్తకాన్ని బి ఎ తృతీయ సంవత్సర విద్యార్థి ఎఎన్ ప్రసన్న బాబు పుస్తక సమీక్ష చేస్తూ 1933 లో శ్రీశ్రీ ఈ కవితతోనే మహాప్రస్థానాన్ని మొదలు పెట్టాడన్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అంటాడు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాయప్ప, జెవి. నాగేంద్రప్రసాద్, డీ. ప్రవీన్ డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్ డాక్టర్ జి ఏ ప్రసాదరావు, సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనోత్సవాన్ని అన్ని విధ్యాయాలకు చేరువ చేసిన ఘనత పుస్తక సమీక్షసంఘానిది అని అన్నారు. జాయింట్ సెక్రెటరీ మిస్ చందన కావ్య వందన సమర్పణ గావించారు.

** ఆంధ్రప్రభ : 19.11.2021 *

20-09-2022



2-Sep-2019



# ఎగిరే.. పైకెగిరే..

**చిన్నతనం నుంచి కన్న కలలను సాకారం చేసుకునే దిశగా విద్యార్థులు ముందడుగు వేశారు. ఎన్‌సీసీలో చేరి నిరంతరం సాధనతో పట్టుదలతో కృషి చేసి, రాష్ట్ర స్థాయిలో పతకాల పంట పండించారు. జాతీయ స్థాయిలో జరిగే వాయుసైనిక్ శిబిరానికి ఎంపికై సత్తా చాటారు.**

## తెలుగు రాష్ట్రాల ఎన్‌సీసీ వాయుసైనిక్ శిబిరంలో బంగారు పతకాలు

## జాతీయస్థాయి శిబిరానికి ఎంపికైన విద్యార్థులు

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల విద్యార్థులకు సంయుక్తంగా వరంగల్‌లో గత నెల 29 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు ఎన్‌సీసీ శిబిరంలో అంతర విభాగాల పోటీల్లో విజయవాడకు చెందిన 8(ఎ) ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ వాయుసేన వాలంటీర్లు బంగారు పతకాలు సాధించారు. ప్రథమ స్థానంలో నిలిచిన నలుగురు కేడెట్లు అక్టోబరు 5 నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగే జాతీయ స్థాయి వాయుసైనిక్ శిబిరానికి వెళ్లనున్నారు. ఏరోమోడలింగ్ కంట్రోల్ లైన్ ఫ్లయింగ్, ఏరో మోడలింగ్ స్టాటిక్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన వీరంతా జాతీయ స్థాయి పోటీల్లో రాణించేందుకు సాధన చేస్తున్నారు. రోజూ సాయంత్రం యూనిట్‌లో ఎన్‌సీసీ అధికారి విద్యాసాగర్ నేతృత్వంలో శిక్షణ పొందుతున్నారు. వీరు జాతీయస్థాయిలో సత్తా చాటితే నగదు పురస్కారంతో ఉన్నత చదువులకు ధ్రువీకరణ పత్రాలు ఎంతో ఉపయోగపడతాయి. రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడలో ఎన్‌సీసీ ఫ్లయింగ్ యూనిట్లున్నాయి. ఎన్‌సీసీ వాయుసేన వాలంటీర్లలో ఆసక్తి కనబర్చే వారిని గన్నవరం విమానాశ్రయానికి తీసుకెళ్లి శిక్షణ ఇస్తారు. యుద్ధ విమానాలు, క్షిపణుల నమూనాల తయారీకి సంబంధించి గురునానక్ కాలనీ ఎన్‌సీసీ యూనిట్‌లో శిక్షణ అందిస్తున్నారు. ఏరోమోడలింగ్ కంట్రోల్ లైన్ ఫ్లయింగ్‌కి సంబంధించి రోజూ ఉదయం ఆంధ్రా లయోలా కళాశాలలో తరగతులు ఉంటాయి.



కేడెట్లకు ఏరో మోడలింగ్‌లో శిక్షణ ఇస్తున్న ఎన్‌సీసీ అధికారి విద్యాసాగర్



### నాన్న స్ఫూర్తితో..

మాది పటమట లంక. మా నాన్నకు ఎన్‌సీసీ వాయుసేనలో 'సి' సర్టిఫికెట్ ఉంది. తరచూ ఆయన అనుభవాలను పంచుకునేవారు. దీంతో చిన్నతనం నుంచి విమానాలు, పైలెట్ ఉద్యోగం అంటే ఆసక్తి ఏర్పడింది. ఇంటర్ స్థాయిలో 8(ఎ) వాయుసేన యూనిట్‌లో చేరాను. కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్నా శిక్షణ నిమిత్తం లయోలా కళాశాలకు వెళ్లేదానిని. రెండో ఏడాదిలో ఉండగా నాకున్న ఆసక్తి దృష్ట్యా అధికారులు ఎయిర్ మోడలింగ్ కంట్రోల్ లైన్ ఫ్లయింగ్‌లో శిక్షణ ఇచ్చారు. వరంగల్ శిబిరంలో బంగారు పతకం పొందడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చేయాలనుకుంటున్నా. పైలెట్ కావాలనేది నా ఆకాంక్ష.

**- చందు లలిత హారిణి, నారాయణ కళాశాల, సీనియర్ ఇంటర్**



### ఒత్తిడిని అధిగమించి..

మాది మొగల్రాజపురం. ఇంటర్ లయోలా కళాశాలలో చదివినప్పుడే ఎన్‌సీసీ వాయుసేన విభాగంలో చేరాను. నాన్న గోవింద్ వ్యాపారి, అమ్మ పుష్పకుమారి న్యాయవాది. అమ్మ నుంచి నేర్చుకున్న ఓర్పు, సహనం, ఇతరులకు సాయపడే గుణం అలవర్చుకున్నా. ప్రస్తుతం బీఏ స్టాటిస్టిక్స్‌లో మొదటి సంవత్సరం చదువుతున్నా. వరంగల్ ఎన్‌సీసీ శిబిరంలో ఏరో మోడలింగ్ స్టాటిక్ విభాగంలో స్వర్ణం సాధించా. నమూనాల గణన చేయడంతో పాటు 18 గంటల్లో కొత్తనమూనాలు తయారు చేసి ప్రదర్శనలో ఉంచడం ఎంతో ఒత్తిడితో కూడుకుంది. అయినా దానిని అధిగమించి స్వర్ణం సాధించాం. భవిష్యత్తులో న్యాయవృత్తిలో చేరాలనేది నా ఆశయం.

**- వంజాలి సంతోషి, బీఏ, లయోలా కళాశాల**



### చిన్న విమానాల నియంత్రణలో పట్టు

మాది గుంటుపల్లి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ బ్రాంచిలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. చిన్నతనం నుంచి ప్రజా సేవ చేయాలనుకునేవాణ్ని. కళాశాలలో ఎన్‌సీసీ విభాగం లేకపోయినా పక్కనే ఉన్న లయోలా కళాశాలకు వెళ్లి శిక్షణ తీసుకుంటున్నాను. ఎయిరోమోడలింగ్‌లో యూనిట్ అధికారులు ఇస్తున్న ప్రోత్సాహంతో చిన్నవిమానాలను నియంత్రణ చేసే ప్రక్రియలో పట్టు సాధించా. దీంతో శిబిరంలో ప్రథమ స్థానంలో నిలిచాను. మా తాత రైల్వేలో సీనియర్ సెక్షన్ అధికారిగా ఉండటంతో ఆయన ప్రభావం నాపై ఎంతో ఉంది. ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజల అవస్థలను మెరుగుపర్చాలనే లక్ష్యంగా [illegible] కావాలనేది నా ఆకాంక్ష.

**- [illegible], ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల**



### ప్రయోగాలు అంటే ఇష్టం

మాది ప్రకాష్‌నగర్. 8వ తరగతిలో ఉన్నప్పుడే పైలెట్ కావాలనుకునే వాణ్ని. లయోలా కళాశాలలో చేరిన తర్వాత కల నెరవేర్చుకునే అవకాశం కనపడింది. చిన్నతనం నుంచి ప్రయోగాలంటే ఇష్టం. ఈ నేపథ్యంలో ఎన్‌సీసీలో చేరి, వాయుసేన విభాగంలో విమానాల నమూనాల తయారీ శిక్షణ తీసుకున్నా. బాల్సా ఉడ్‌తో చిన్నపాటి విమానాలు, క్షిపణుల నమూనాలు తయారీ చేయడం నేర్చుకున్నా. శిబిరంలో అధికారులు ఇచ్చిన సమయంలో నమూనా రూపొందించాలి. రోజుకు 8 గంటల చొప్పున పని చేసి, మూడు రోజుల్లో నమూనా తయారు చేశాం. జాతీయ స్థాయి శిబిరంలో కొత్తవి రూపకల్పనకు యూనిట్‌లో శిక్షణ పొందుతున్నాం.

**- దివాకర [illegible] సాయి, లయోలా కళాశాల, బీఎస్సీ**

* 21-04-2022 - ఈనాడు *

21-22, April 2022

## ప్రాతినిధ్య విధానానికి సాంఖ్యక శాస్త్రం దోహదం

**కరెన్సీనగర్, న్యూస్ టుడే:** దత్తాంశ విశ్లేషణలో ప్రపంచ స్థితిగతులను నిర్ధారించేది సాంఖ్యక శాస్త్రమేనని నేషనల్ స్టాటిస్టికల్ కార్యాలయం మాజీ డైరెక్టర్ జనరల్ ఎం పీటర్ జాన్సన్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల సాంఖ్యక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కార్యశాలకు గురువారం ఆయన హాజరై మాట్లాడుతూ మన ప్రాతినిధ్య విధానంలో దిగువ స్థితి నుంచి ఉన్నత స్థాయికి చేరేలా సాంఖ్యక శాస్త్రం దోహదపడుతుందన్నారు. రిసోర్సు పర్సన్ రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి జి.ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్పలు అతిథులను సత్కరించారు. సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి మున్న శ్రీనివాసరావు తదితరులున్నారు.




ముఖ్యఅతిథి పీటర్ జాన్సన్‌ను సత్కరిస్తున్న ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప తదితరులు

THE HANS INDIA

# 'Data dissemination game changer'

## Speakers at workshop emphasise on quality, credibility of data

HANS NEWS SERVICE
VIJAYAWADA

FORMER Director General of National Statistical Office (NSO) M Peter Johnson said that data dissemination is the game changer of today's world of statistics. "Our way of representation changes everything from zero to hero," he said and stressed on data quality and credibility should be confidential and unbiased.

He inaugurated national-level workshop on Data Dissemination at Andhra Loyola College here on Thursday.

R Kiran Kumar, Deputy Director General of the National Statistical Office, the guest of honour said, "If you wish to shine like sun then you should burn like sun."

In the evening session, resource person G Prasanna Kumar, Executive officer, Director of Census Operations of AP Home Ministry highlighted various stages of data dissemination, collection of data sets which will be more useful in the next ten years planning and implementation of socio, economic and demographic polices.

Correspondent Rev Fr Dr M Sagayaraj, Principal Rev Fr Dr GAP Kishore and Vice-Principal Fr G Rayappa felicitated the guests. The workshop was welcomed by its convener Dr Nunn Srinivasa Rao. All the faculty members of statistics department were present.




Dignitaries at a national level workshop on data dissemination at Andhra Loyola College in Vijayawada on Thursday

# ఆకట్టుకున్న ప్రాజెక్టులు

కరీంనగర్, న్యూస్‌టుడే : ఆంధ్ర లయోలా కళాశాల, విజువల్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ మీడియా ఆధ్వర్యంలో సోమవారం లయోలా కళాశాలలో మీడియా కాన్ఫరెన్స్ 2021 సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది హిందూ చీఫ్ బ్యూరో అప్పాజీ, గౌరవ అతిథులుగా సిస్టలా ఫ్రీలాన్స్ ఎడిటర్, సినిమాటోగ్రాఫర్ సాయి సూర్య, రచయిత, సహాయ దర్శకుడు షేక్ మనస్సార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీ తృతీయ సంవత్సరం విజువల్ కమ్యూనికేషన్ చదువుతున్న విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సందేశాత్మక ప్రకటనగా మద్యం తాగి వాహనాన్ని నడపొద్దు, పరిశోధన పత్రంగా ఏ స్టడీ ఆన్ ద ఎఫ్టెక్స్ ఆఫ్ కొవిడ్-19 పాండమిక్ ఆన్ అండర్ గ్రాడ్యుయేట్, డాక్యుమెంటరీగా ఆన్‌లైన్ గురుకులం, వాణిజ్య ప్రకటనగా ఖ్లా బ్లాస్టలను ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ జీఏపీ కిషోర్ ప్రకటించారు. ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు అతిథులు అవార్డులు ప్రదానం చేశారు.



అవార్డులు సాధించిన విద్యార్థులు

ఈనాడు 21.12.2021

K-68 ఈనాడు 22-12-2021

## ఆధిక్యంలో ఆంధ్రా లయోలా క్రీడాకారులు



తలపడుతున్న ఆంధ్రా లయోలా, డీఏఆర్ కళాశాల జట్లు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** కృష్ణా విశ్వవిద్యాలయం పురుషుల అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలో భాగంగా తొలి రోజు మంగళవారం పోటీలు ముగిసే సరికి ఆతిథ్య లయోలా కళాశాల జట్టు లీగ్‌లో నాలుగు పాయింట్లతో ఆదిక్యంలో కొనసాగుతుంది. టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొంటున్నాయి. నాకౌట్ దశలో శారద కళాశాల (నూజివీడు) జట్టుపై కేబీఎన్ కళాశాల జట్టు, ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై డీఏఆర్ కళాశాల (నూజివీడు)జట్టు విజయం సాధించి లీగ్‌లో ప్రవేశించాయి. వీటితో పాటు 2019-20లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఆంధ్రా లయోలా, వికాస్ వ్యాయామ విద్య కళాశాల (నున్న)జట్లు నేరుగా లీగ్‌లో తలపడుతున్నాయి. మంగళవారం సాయంత్రం జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో ఆంధ్రా లయోలా కళాశాల జట్టు.. డీఏఆర్ కళాశాల, వికాస్ వ్యాయామ విద్యా కళాశాల జట్లపై విజయం సాధించింది. కేబీఎన్ జట్టు వికాస్ కళాశాలపై గెలుపొందింది.

* ఈనాడు: 23.03.2022 *

# పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టండి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** పర్యావరణ కాలుష్యంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, పరిష్కార మార్గాలను నిరంతరం అన్వేషిస్తూ ఉండాలని ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ పి. ఉదయభాస్కర్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆర్థిక సహకారంతో 'సుస్థిర అభివృద్ధికి హరిత సాంకేతిక పరిజ్ఞానం' అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. స్వాతంత్ర్యం నుంచి ఇప్పటి వరకు కాలుష్యం పెరగడానికి గల కారణాలను కాలుష్య నియంత్రణ మండలి అధికారి కె. ఆర్. విజయ్ మోహన్ వివరించారు. అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణ, కాలుష్య నివారణ, నీటి యాజమాన్య పద్ధతులపై సదస్సు జరిగింది. కళాశాల భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల జనాబా కేవలం భూగర్భ జలాలపైనే ఆధారపడుతూ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి వర్షపునీటి బొట్టును భూమిలోకి పంపాలని సూచించారు. తొలుత సదస్సును ప్రిన్సిపల్ ఫాదర్ జి. ఎ. పి. కిశోర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్. రాజు ప్రారంభించగా, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి. వి. రమణ, కె. రాయపరెడ్డి, రాజు పర్యవేక్షించారు.



పరిశోధనల సంపుటి ఆవిష్కరిస్తున్న ఉదయభాస్కర్, విజయ్ మోహన్, ప్రిన్సిపల్ కిశోర్ తదితరులు

### ఆంధ్ర లయోలా కళాశాలలో ...

**భారతీనగర్:** ఆంధ్ర లయోలా కళాశాలలో రసాయనశాస్త్ర విభాగం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆర్థిక సహకారంతో సుస్థిర అభివృద్ధికి హరిత సాంకేతిక పరిజ్ఞానం, నీటి సంరక్షణపై మంగళవారం అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పర్యావరణ నిపుణులు ఏపీపీఎస్సీ పూర్వ అధ్యక్షుడు ఆచార్య పి. ఉదయభాస్కర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ ఆఫీసర్ కె.వి జయమోహన్ మాట్లాడుతూ అనవసరమైన నీటి వినియోగాన్ని తగ్గించి నీటి వనరులను రక్షించుకోవాలన్నారు. నీటి కాలుష్యానికి కారణమైన అద్దకాలను హరిత పద్ధతిలో ఉత్తేజిత కార్బన్ ఉపయోగించి తొలగించే విధానాన్ని ఆచార్య కె.నాగరాజు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.పి కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎస్.రాజు, రసాయనిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.రాయపరెడ్డి, డాక్టర్ జి.వి రమణ, కె.టి. ఎస్.ఎస్ రాజు, సహాయ భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సిద్ధార్థ మహిళా కళాశాలలో ...

**లబ్బీపేట:** సిద్ధార్థ మహిళా కళాశాలలో వాటర్ అనాలసిస్ టెక్నిక్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్యురేట్ ల్యాబ్స్ జీఎం కె.మనోహర్ మాట్లాడుతూ మంచి నీరు మనిషికి ఔషధం లాంటిదని దాని ద్వారా కొన్ని రకాల రోగాలను నయం చేయవచ్చని, మంచి నీటిని కలుషితం చేయకుండా చూడాలని వృధా నీటిని ఒడిసి పట్టే విధానంపై అవగాహన పెంచుకుని భావితరాలకు మంచి నీటిని అందించాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మీ, ప్రిన్‌పాల్ ఎస్. కల్పన, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి: 23-03-2022 *

* సాక్షి : 23-03-2022 *

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## లయోలాలో ప్రారంభమైన జాతీయ సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న ఉదయభాస్కర్, ఫాదర్ కిషోర్

**గుణదల (విజయవాడ తూర్పు):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఆచార్య పి. ఉదయభాస్కర్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో సుస్థిర అభివృద్ధికై హరిత సాంకేతిక పరిజ్ఞానం అంశంపై జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో కాలుష్యంపై నియంత్రణ కొరవడిందన్నారు. నానాటికీ పర్యావరణ కాలుష్యం అధికమవుతోందని తెలిపారు. మానవ తప్పిదాల వలన కాలుష్యం అంతకంతకు పెరుగుతోందని చెప్పారు. ఫ్యాక్టరీలు, వాహనాల వల్ల పెద్దఎత్తున పర్యావరణం కాలుష్య కోరల్లో చిక్కుకుంటోందని తెలిపారు. ఫలితంగా వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. పర్యావరణాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. అనంతరం ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్ అధికారి కేఆర్ విజయ మోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కాలుష్యాన్ని నియంత్రించే దిశగా ఇళ్లు, రోడ్లు, విద్యా సంస్థలు ఇలా అన్ని ప్రదేశాల్లో మొక్కలు పెంచాలని సూచించారు. గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించే చెట్లు పెద్ద మొత్తంలో ప్రాణవాయువును విడుదల చేస్తాయని పేర్కొన్నారు. తద్వారా పర్యావరణంలో కాలుష్యం క్రమంగా తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, పీజీ వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాజు, రసాయన శాస్త్ర అధ్యాపకులు జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వర్షపు బొట్టును సద్వినియోగం చేసుకోవాలి

## ఆచార్య ఉదయభాస్కర్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

**గుణదల, మార్చి 22 (ప్రభ న్యూస్) :** భూగర్భ జలాల సంక్షోభాన్ని నివారించేందుకు ప్రతి వర్షపు బొట్టును సద్వినియోగం చేసుకోవాలని ఏపిపియస్సీ మాజీ ఛైర్మన్ ఆచార్య పి. ఉదయ భాస్కర్ సూచించారు. ఆంధ్ర లయోలా కళాశాలలో కళాశాల రసాయనికశాస్త్ర విభాగం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణ, కాలుష్య నివారణ, నీటి యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సుస్థిర అభివృద్ధికై హరిత సాంకేతిక పరిజ్ఞానం అనే అంశం పై జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు. ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి ప్రాముఖ్యతను వివరించి భూభాగంలో నీటి శాతాన్ని తెలిపారు. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా మూడు వందల కోట్ల జనాభా కేవలం భూగర్భ జలాలపై ఆధారపడుతూ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వక్తలు తెలిపారు. సంక్షోభ నివారణకై ప్రతి వర్షపు బొట్టు ను ఎప్పుడు పడిన, ఎక్కడ పడిన భూమిలో కి పంపండి అనే నినాదంతో వర్షపు నీటి సంరక్షణకు పిలుపునిచ్చారు. పర్యావరణ కాలుష్యం గురించి వివరిస్తూ పరిష్కారాలు సూచించారు. స్వాతంత్ర్యం నుండి ఇప్పటివరకు కాలుష్యం పెరగడానికి గల కారణాలను కూలంకషంగా వివరించారు. నీటి కాలుష్యానికి కారణమైన అద్దకాలను హరిత పద్ధతిలో ఉత్తేజిత కార్బన్ ఉపయోగించి తొలగించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విజయవాడ ప్రాంత ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ ఆఫీసర్ కె.ఆర్. విజయ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి. ఎ.పి. కిషోర్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్. రాజు, రసాయనిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.వి. రమణ, కె. టి .ఎస్ .ఎస్. రాజు, డాక్టర్ కె.రాయపరెడ్డి, ఆచార్య కె.నాగరాజు, డాక్టర్ టి. శ్రీ కుమార్ పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 23-03-2022 *

ఈనాడు : 23/04/2022

# అన్నిరంగాల్లో సాంఖ్యకశాస్త్ర విద్యార్థులకు అవకాశాలు



గోపాల్‌ను సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని దత్తాంశ విశ్లేషణ చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్ డైరెక్టర్ బి.గోపాల్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల సాంఖ్యక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యశాల శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ సాంఖ్యక శాస్త్ర విద్యార్థులకు అవకాశాలుంటాయని పేర్కొన్నారు. నేషనల్ స్టాటస్టికల్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ వనరుల స్థిరత్వం, జనాభా గణన, అంతర్గత అంచనాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కమిషనర్ టి.విజయ కుమార్ రెడ్డి, ఐఐటీ భువనేశ్వర్ పూర్వ ఆచార్యులు మీర్ మొహ్మద్ అలీ వివిధ విషయాలపై ప్రసంగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పాదర్ రాయప్ప అతిథులను సన్మానించారు. సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి నున్న శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ఈనాడు: 24/04/2022

# ఆంగ్ల భాషపై పట్టు అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంగ్లంపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని ఆంధ్రా లయోల కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ జి.రాయప్ప అన్నారు. ఆంగ్ల భాషాభివృద్ధికి పునాదులు వేసిన విలియం షేక్‌స్పియర్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ ఆంగ్ల భాషాదినోత్సవం సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది.



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, పక్కన రంగబాబు

ముఖ్యఅతిథిగా హాజరైన రాయప్ప మాట్లాడుతూ ఆంగ్ల భాషపై ప్రతి విద్యార్థి అధ్యయనం చేయాలన్నారు. ఆంగ్ల విభాగాధిపతి రంగబాబు, సీనియర్ అధ్యాపకులు దాసరి ప్రవీణ్‌లు షేక్‌స్పియర్ నాటకాల్లో పద్యాలను వల్లెవేసి పాత్రల అనుకరణలు, రచనల విశ్లేషణ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

* THE HINDU = 23.05.2022 *

# Stay connected to you roots, students told



Students of Andhra Loyola College participating in Ethnic Day celebrations on Saturd

The Hindu Bureau
VIJAYAWADA

It is essential to learn to respect and appreciate our own culture and that of others, said Golla Narayana Rao, president of the Andhra Academy of Arts.

Addressing students of Andhra Loyola College as part of 'Ethnic Day' celebrations organised on the theme 'Respecting Respective Roots', Mr. Narayana Rao said, "It is important to learn about one's own heritage, origins and traditions that define one. We need to know where we belong," he said.

He complimented the college management for celebrating diverse ethnicities at a time when society is divided in terms of caste, religion and region.

Students attired in ethnic wear like sherwanis, ghagras, saris, kurta-dhoti, and other traditional outfits sauntered across the campus that also saw an array of food items exhibited at the venue as part of an ethnic food festival.

Earlier, students showcased their colourful attire walking from the main office to the football ground.

Pravalika, a B.Sc second year student bagged the first prize in the ethnic wear competition, Vinay from second year secured the second prize while Mounica from B.Sc first year came third.

The college Rector Fr. Balashowri, Correspondent Fr. Sahayaraj, Principal Fr. Kishore, Vice-Principal, Vice-Principal Fr. Anil, Dean of Student Activities Sai Mamatha, student coordinators, a[illegible] participa[illegible]

The Ma[illegible] campus w[illegible] tivity as [illegible] Entrepre[illegible] lopment [illegible] tion with [illegible] Club' of [illegible] town, ush[illegible] of Sankra[illegible] festivities.

The In[illegible] president [illegible] secretary [illegible] the colle[illegible] Vice-Prin[illegible] augurate[illegible] mela. An [illegible] prising 40 [illegible] students [illegible] highlight[illegible] various w[illegible] tivities [illegible] Club, M[illegible] proceeds [illegible] tion wo[illegible] welfare [illegible] men.

CamScanner

3. Sphoorti, 23, 05.12.2022 to 06.01.2023

* ఈనాడు : 23.05.2022 *

# ప్రోత్సాహంతోనే రాణింపు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** నేటి సమాజంలో స్త్రీ, పురుషులు అన్ని రంగాల్లోనూ సమానంగా రాణిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని డాక్టర్ కె.ఎస్.ఎల్.శ్రుతి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'జండర్ ఈక్వాలిటీ- జండర్ ఈక్విటీ' అంశంపై అతిథోపన్యాసం నిర్వహించారు. ఆంగ్ల విభాగాధిపతి ఎన్.రంగబాబు, వైస్ ప్రిన్సిపల్ దాసరి ప్రవీణ్, సాయిరామ్, బి.రాజు, సాయి మమత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11:49 am

8. Workshop, 23.05.2022-25.05.2022,

* ఈనాడు: 26.06.2021 *

## DEPARTMENT OF MATHEMATICS, NEWS PAPER CLIPPINGS

## 2021-2022

### NATIONAL WEBINAR : 26.06.2021

ఈనాడు

28-Jun-21 | ANDHRA PRADESH

### దైనందిన జీవితంలో గణిత శాస్త్రం కీలకం

**ఆరెన్నీ నగర్, న్యూస్‌టుడే:** దైనందిన జీవితంలో ప్రతి అంశమూ గణిత శాస్త్రంతో ముడిపడి ఉందని పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర ఆచార్యులు డాక్టర్ ఎ.పార్థిబన్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'గణిత శాస్త్రం - సమకాలీన పోకడలు' అంశంపై జాతీయ వెబినార్ నిర్వహించారు. ముఖ్య వ్యాఖ్యాతగా పార్థిబన్ మాట్లాడుతూ ప్రస్తుత కరోనా విపత్కర పరిస్థితుల్లో అంతర్జాల సదస్సుల తోనే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గణితశాస్త్రంలోని సున్నాకు ఉన్న ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. గణితంలోని వివిధ అంశాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో విపులీకరించారు. ఈ సదస్సులో కర్ణాటక, తమిళనాడు, జమ్ము కశ్మీర్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 198 మంది గణిత శాస్త్ర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తొలుత సదస్సును కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి ప్రారంభించగా, సదస్సు ఛైర్మన్ ఫాదర్ జి.ఎ.పి.కిశోర్, కన్వీనర్ వరుచూరి వేణుగోపాలరావు, సమన్వయకర్త జి.కిరణ్‌కుమార్ పర్యవేక్షించారు.

ఈనాడు

26-08-2021

# విజ్ఞాన ప్రపంచానికి పుస్తకాలే కీలకం



విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ఫాదర్ రాజు, తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విజ్ఞాన ప్రపంచానికి పుస్తకాలు కిటికీల వంటివని ఆంధ్రా లయోల పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్.రాజు అన్నారు. కళాశాల పుస్తక సంఘం ఆధ్వర్యంలో 'ది ప్లేస్ ఆఫ్ ఇల్యూజన్స్' చిత్రా బెనర్జీ రచించిన మహా భారతంలోని మయసభ సందర్భంగా జరిగిన సంఘటనల్లో ద్రౌపది పాత్ర చిత్రీకరణ అంశంపై బుధవారం కళాశాలలో నిర్వహించిన పుస్తక సమీక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రహదార్లు దేశ సంస్కృతికి ప్రతీకలని, దర్పణం మన ఆలోచనా దృక్పథాన్ని బహిర్గతం చేస్తుందని విద్యార్థులు వీటిని గుర్తుంచుకోవాలన్నారు. కళాశాల ఎంబీఏ ప్రథమ సంవత్సర విద్యార్థిని వి.మనీషా మాట్లాడుతూ పాంచాల దేశానికి చెందిన మహిళ కావడం చేత ద్రౌపదికి పాంచాలి అని పేరు వచ్చిందని, ద్రౌపది నేటి మహిళా హక్కుల పోరాటం చేసే వారికి గొప్ప స్ఫూర్తి ప్రదాతన్నారు. కళాశాల గ్రంథాలయాధికారి జి.ఎ.వరప్రసాద రావు, సమన్వయకర్త తుమ్మల శ్రీకుమార్, పీజీ గ్రంథాలయాధికారి రోజామణిలు మాట్లాడుతూ ద్రౌపది పాత్ర ఛుట్టూ అనేక వివాదాస్పద వివరణలు ఉన్నప్పటికీ చిత్రా బెనర్జీ పుస్తకంలో ద్రౌపదీ పాత్రను గొప్పగా చిత్రీకరించడం హర్షణీయమన్నారు.

* ఈనాడు : 28.10.2021 *

## ఆర్థిక స్వావలంబనకు కృషి చేయడం అభినందనీయం



జ్యోతి వెలిగిస్తున్న
వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** డిగ్రీ విద్యతో పాటు ఆర్థిక స్వావలంబనకు కృషి చేయడం అభినందనీయమని లయోల కళాశాల వైస్‌ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప అన్నారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆయన పుట్టగొడుగుల తయారీపై మూడు రోజుల కార్యశాలను బుధవారం ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, తనూశ్రీ పుట్టగొడుగుల కేంద్రం పర్యవేక్షణలో డిగ్రీ విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. గురువారం పీజీ విద్యార్థులకు, శుక్రవారం నగరంలోని మహిళలకు పుట్టగొడుగుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. మొత్తం 112 మంది విద్యార్థులు శిక్షణ తీసుకున్నారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, వృక్షశాస్త్ర విభాగం రిసోర్సు పర్సన్ బి.శివకుమారి, తనూస్ కేంద్రం నిర్వాహకుడు జయచంద్ర పర్యవేక్షించారు.

5

* ఈనాడు: 28.11.2021 *



లయోలా కళాశాలలో అదనపు డీజీ సంజయ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** రాజ్యాంగంతో ప్రతి ఒక్కరికీ హక్కులు లభించాయని అదనపు డీజీ ఎన్.సంజయ్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పౌరశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ రాయప్ప, విద్యార్థి కార్యకలాపాల ముఖ్య కార్యదర్శి డాక్టర్ శామ్యూల్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు : 28.11.2021 *

# INVITED TALK : 27.11.2021

ఈనాడు

epaper.eenadu.net

## ప్రవేశ పరీక్షల్లో విజయానికి గణితశాస్త్రం కీలకం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** వివిధ ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించడంలో గణితశాస్త్రం ముఖ్య భూమిక పోషిస్తుందని ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయ ఆచార్యులు రౌతు విజయ కృష్ణ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వైద్యశాస్త్రం -శస్త్రచికిత్సలు- గణితశాస్త్రం' అంశంపై అతిథోపన్యాసం శనివారం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, షేక్ సుభానీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 28/11/2021 EditionName : ANDHRA PRADESH PageNo : 07

## గణితశాస్త్ర ప్రాముఖ్యతపై అవగాహన

గుణదల (విజయవాడ తూర్పు): ఆధునిక ప్రపంచంలో గణితశాస్త్రానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రౌతు విజయకృష్ణ తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాలలో శనివారం గణితశాస్త్ర ప్రాముఖ్యత అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలని సూచించారు. విద్యా విధానంలో గణిత శాస్త్రానికి అత్యంత ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలలో సైతం గణితశాస్త్ర అంశాలనే ప్రస్తావిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ రాయప్ప, గణిత శాస్త్ర విభాగాధిపతి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Sun, 28 November 2021 https://epaper.sakshi

* ఈనాడు : 29-07-2021 *

## INTERNATIONAL e-CONFERENCE : 28.07.2021 & 29.07.2021

ఈనాడు
epaper.eenadu.net

### లయోలాలో అంతర్జాతీయ అంతర్జాల గణిత సదస్సు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోలా కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ అంతర్జాల సదస్సు బుధవారం ప్రారంభమైంది. గణితశాస్త్రంలోని ఆధునిక పోకడలు అంశంపై సదస్సు నిర్వహించగా ప్రధాన వక్తగా పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల ఆచార్యులు ఫాదర్ వి. ఆంథోనీ స్వామి గణితంలోని వివిధ అంశాల్లోని ఆధునిక పోకడలు వివరించారు. అమెరికా సంయుక్త రాష్ట్రంలోని టెక్సాస్ నుంచి ప్రొవిన్స్ శౌరి కుమార్ తన సందేశంలో ఆధునిక కంప్యూటర్ సైన్స్‌లో గణిత శాస్త్ర ప్రభావంపై మాట్లాడారు. తొలుత సదస్సును కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, రెక్టార్ బాలశౌరి ప్రారంభించి సందేశాలిచ్చారు. సదస్సును గణిత శాస్త్ర విభాగాధిపతి వరుచూరి వేణుగోపాలరావు పర్యవేక్షించగా, కన్వీనర్‌గా మరియదాసు వ్యవహరించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లోని గణిత శాస్త్ర అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్ని పరిశోధనా పత్రాలను సమర్పించారు.

Date : 29/07/2021
EditionName : ANDHRA PRADESH( AMARAVATI. )

### ఆధునిక పోకడలతో గణితంలో సత్ఫలితాలు

**పులివెందుల లయోల డిగ్రీ కళాశాల ఆచార్యులు ఫాదర్ డాక్టర్ వి.ఆంథోని స్వామి**

గుణదల, జులై 28: సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గణితశాస్త్రంలోనూ ఆధునిక పోకడలను అనుసరిస్తేనే సత్ఫలితాలు సాధించగలుగుతామని పులివెందుల లయోల డిగ్రీ కళాశాల ఆచార్యులు ఫాదర్ డాక్టర్ వి.ఆంథోని స్వామి తెలిపారు. నగరంలోని ఆంధ్రా లయోల కళాశాలలో అంతర్జాతీయ అంతర్జాల గణిత సదస్సును జూమ్ యాప్ ద్వారా బుధవారం నిర్వహించారు.

తెలుగురాష్ట్రాల్లోని డిగ్రీ కళాశాలలతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన డిగ్రీ కళాశాలల గణితశాస్త్ర ఆచార్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. గణితశాస్త్రంలో వస్తున్న వినూత్నమార్పులను అవలోకనం చేసుకుంటూనే భవిష్యత్తు ఉంటుందని అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని టెక్సాస్ నుంచి లయోల కళాశాల పూర్వవిద్యార్థి ప్రొఫెసర్ శౌరి కుమార్ తెలిపారు. గణిత శాస్త్రం ఆధునిక కంప్యూటర్ సైన్స్‌లో ఎలా ఉపయోగిస్తారో వివరించారు. గణితశాస్త్రంలో పట్టు సాధించిన వారు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని చెప్పారు. కళాశాల రెక్టర్ ఫాదర్ పి.బాలశౌరి, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.సగాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, గణితశాస్త్ర విభాగం అధిపతి వరుచూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

* ఈనాడు: 30-07. 2021 *

# INTERNATIONAL e-CONFERENCE : 28.07.2021 & 29.07.2021

## ముగిసిన అంతర్జాతీయ గణిత సదస్సు

గుంటూరు, జూలై 29: సమాజంలో దైనందిన జీవితానికి దగ్గర సంబంధం ఉన్నది గణితశాస్త్రం ఒక్కటేనని అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన ఆచార్యులు వి.సాల్మన్ రాజు తెలిపారు ఆంధ్రాలయోల కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ అంతర్జాల గణితశాస్త్ర సదస్సు శుక్రవారంతో ముగిసింది. సదస్సులో పలు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి పలువురు వక్తలు జూమ్ యాప్ ద్వారా పాల్గొన్నారు. బి. సాల్మన్ రాజు మాట్లాడుతూ...గణిత శాస్త్రంలో సమీకరణల సాధనలో ఆధునిక పోకడలను ఉదాహరణలతో వివరించారు. చెన్నై డీఎంఐ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు ఆంబ్రోస్ ప్రభు గణిత సాంఖ్యక శాస్త్రంలోని వివిధ అంశాలు దైనందిన జీవితంలో ఎలా ఉపయోగపడతాయనేది వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీఏపీ కిషోర్, గణితశాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు. సదస్సుకు కార్యనిర్వాహక కార్యదర్శిగా ఫాదర్ జి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

### ముగిసిన గణిత సదస్సు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** గణితశాస్త్రంలోని ఆధునిక పోకడలను బోధనాభ్యసనంలో అందిపుచ్చుకోవాలని [illegible] ఆచార్యులు [illegible] అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ అంతర్జాల సదస్సు గురువారంతో ముగిసింది. తొలుత అమెరికా నుంచి వి.సాల్మన్ రాజు గణితంలోని సమీకరణాల సాధనలో కొత్త విధానాలపై మాట్లాడారు. దైనందిన జీవితంలో గణితం అంశాన్ని చెన్నై డీఎంఐ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు ఆంబ్రోస్ ప్రభు వివరించారు. ఇదే కళాశాలకు చెందిన ప్రొఫెసర్ సుందరి సాంఖ్యక శాస్త్రంలో ఆధునిక బోధనా విధానాలను విశదీకరించారు. తొలుత కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్.రాజు, ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి కిషోర్, గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు ముగింపు సందేశాలు ఇచ్చారు. ఫాదర్ కిరణ్ కుమార్ పర్యవేక్షించగా ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా, మహారాష్ట్రల్లోని గణిత శాస్త్ర అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.




Date : 30/07/2021 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI. ) PageNo :

ఈనాడు

31-03-2022

# జెండా కోసం వెంటబడి..



**స్వాతంత్ర్య సమరంలోనే కాదు... నేటికీ యావద్దేశాన్ని ఉద్రూతలూగించేది ఏదైనా ఉందంటే... అది త్రివర్ణ పతాకం! చూడటానికి చిన్న వస్త్రమేగావొచ్చు... కానీ యావద్దేశానికిదో ఆత్మగౌరవ అస్త్రం! అలాంటి అస్త్రాన్ని తయారు చేసి, దానికి ఆమోదం కోసం కాళ్లరిగేలా కష్టపడ్డ మహనీయుడు మన పింగళి వెంకయ్య. 1921లో సరిగ్గా ఇదే రోజు బెజవాడ కాంగ్రెస్ సదస్సులో గాంధీజీకి జెండా ప్రతిపాదన సమర్పించారు వెంకయ్య!**

కృష్ణా జిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో ఎదిగిన పింగళి వెంకయ్య వ్యవసాయశాస్త్రంలో పట్టభద్రుడు. గనులు, వజ్రాలు, ఆధునిక వ్యవసాయంపైనా పరిశోధనలు చేసేవారు. లాహోర్ వెళ్లి ఆంగ్లో వేదిక్ విద్యాలయంలో సంస్కృతం, ఉర్దూ, జపనీస్ భాషల్లోనూ పింగళి వెంకయ్య పట్టు సంపాదించారు. అందుకే... ఆయా నైపుణ్యాల పేరిట ఆయన్ను పత్తి వెంకయ్య, డైమండ్ వెంకయ్య, జపనీస్ వెంకయ్య అని పిలిచేవారు. ప్రస్తుత తెలంగాణ సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం జమీందారు రాజా నాయని వెంకట రంగారావు కోరిక మేరకు 1909లో నడిగూడెంకు వచ్చి వ్యవసాయ శాఖ అధిపతిగా పనిచేశారు వెంకయ్య. సుగంధ ద్రవ్యాలు, వాణిజ్య పంటల సాగుతో పాటు ఈ ప్రాంతంలో పత్తి పంటను తొలిసారి పరిచయం చేశారు. ఏలూరు, చల్లపల్లి ప్రాంతాల్లోనూ అమెరికా నుంచి తెప్పించిన కాంబోడియన్ పత్తి రకాలకు స్థానిక రకాలను జోడించి కొత్తరకం నాణ్యమైన పత్తిని పండించారు. లండన్ రాయల్ అగ్రికల్చరల్ సొసైటీ ఈ ప్రయత్నాన్ని గుర్తించి... వెంకయ్యకు తమ గౌరవ సభ్యత్వం కూడా ఇచ్చి సత్కరించింది.

అలా శాస్త్ర పరిశోధనలతో సాగిన పింగళి వెంకయ్య ... క్రమంగా తన సృజనాత్మక ఆలోచనలను స్వాతంత్ర్య ఉద్యమానికీ జోడించారు. జాతీయ కాంగ్రెస్ సమావేశాల తొలినాళ్లలో బ్రిటిష్ జెండా యూనియన్ జాక్‌నే ఎగరేసేవారు. దాన్ని చూసి కలవర పడ్డ వెంకయ్య... మనదైన జెండా ఉండాలని భావించారు. జాతీయ జెండా నమూనా తయారీ మొదలెట్టారు. 1916నాటికి ఓ పుస్తకం తయారు చేశారు. అందులో భారతావని కోసం 30 రకాల పతాక నమూనాలను పొందుపరిచారు. ఈ పుస్తకం పట్టుకొని ప్రతిసారీ కాంగ్రెస్ సమావేశాలకు వెళ్లటం, వాటిని చూపించటం, కాంగ్రెస్ నాయకత్వాన్ని ఒప్పించటానికి... కాళ్లు అరిగేలా తిరగటం ఆయనకు పరిపాటిగా మారింది.

చివరకు... 1921 మార్చి 31న బెజవాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పింగళి స్వయంగా గాంధీజీని కలిసి తన జెండా నమూనాను సమర్పించారు. కాంగ్రెస్ సదస్సులో ఆమోదించాల్సిందిగా కోరారు. హిందూ, ముస్లింల సమైక్యతకు చిహ్నంగా... ఎరుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన జెండాను పింగళి ప్రతిపాదించారు. జలంధర్‌కు చెందిన విద్యావేత్త లాలా హన్స్‌రాజ్ ఇందులో రాట్నం కూడా ఉండాలని సూచించారు. సరేనన్న వెంకయ్య వెంటనే రంగంలోకి దిగి... మూడు గంటల్లోనే కొత్త నమూనాతో ముందుకొచ్చారు. పింగళి వెంకయ్య ఉత్సాహాన్ని చూసి ఆశ్చర్యపోవటం గాంధీజీ వంతైంది. అయితే... సమయాభావం కారణంగా సదస్సులో జెండా తీర్మానాన్ని ఆ రోజు ప్రవేశపెట్టలేకపోయారు. తర్వాత శాంతి, అహింసలకు ప్రతీకగా తెలుపును కూడా గాంధీజీ ఈ జెండాలో జోడించారు. తన యంగ్ ఇండియా పత్రికలో ఈ విషయాన్ని ఆయన ప్రస్తావించారు. "మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలకు చెందిన పింగళి వెంకయ్య జాతీయ పతాకానికి కొన్ని నమూనాలను సూచిస్తూ ఓ పుస్తకం ప్రచురించారు. కొన్ని సంవత్సరాలుగా దాన్ని అందరికీ చూపిస్తూ ప్రచారం చేస్తున్నారు. జెండా రూపకల్పన, ఆమోదం కోసం వెంకయ్య తపన అభినందనీయం" అని గాంధీజీ రాశారు. అలా పత్తి వెంకయ్య కాస్తా... జెండా వెంకయ్యగా కూడా మారారు.

స్వాతంత్ర్య అమృత మహోత్సవం

తొలుత తెలుపు, మధ్యలో ఆకుపచ్చ, చివర్లో ఎరుపు రంగులతో కూడిన జెండాను ఆమోదించిన జాతీయ కాంగ్రెస్ 1931లో సవరణలు చేసింది. ఎరుపు రంగును కాషాయంగా చేసి.. రంగుల వరుసను కూడా కాషాయం, తెలుపు, ఆకుపచ్చగా మార్చారు. స్వాతంత్ర్యానంతరం జెండా మధ్యలో కాంగ్రెస్ పార్టీ చిహ్నం చరఖా స్థానంలో అశోక చక్రాన్ని పెట్టారు.

జెండా రూపంలో ఓ జాతీయ భావనను అందించిన పింగళి వెంకయ్యను మాత్రం అంతా మరచిపోయారు. స్వాతంత్ర్యానంతరం రాజకీయాలకు దూరంగా ఉన్న వెంకయ్య... నెల్లూరులో స్థిరపడి మళ్లీ విద్యారంగంవైపు మళ్లారు. జెమాలజీ (వజ్రాలు, రత్నాలు, రంగురాళ్ల అధ్యయనం)పై దృష్టిసారించి... దేశంలో ఎక్కడెక్కడ ఎలాంటి వనరులున్నాయో పరిశోధించారు. 1963 జులై 4న పేదరికంలో కన్నుమూశారు.

* ఈనాడు: 31.03.2022 *

# నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి పెట్టాలి


విజేతలకు బహుమతులు అందజేస్తున్న రామిరెడ్డి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, ఆ దిశగా పరిశోధనలు చేయాలని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రామిరెడ్డి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఫిజిక్స్ బిహైండ్ స్మార్ట్ మెటీరియల్స్'పై గత మూడు రోజులుగా జరుగుతున్న కార్యశాల బుధవారంతో ముగిసింది. కార్యశాలలో నిర్వహించిన పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. బెంగళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆచార్యులు శ్రీనివాస నటరాజన్, హైదరాబాద్ జేఎన్‌టీయూ నానో టెక్నాలజీ ఆచార్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్వీ యూనివర్సిటీ ఆచార్యులు జయశంకర్ మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఆచార్యులు ఎన్.వీరయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి సి.శ్రీనివాసరావు, విభాగాధిపతి శ్రీనివాసశాస్త్రి, సమన్వయకర్త డాక్టర్ సహాయ భాస్కరన్‌లు పర్యవేక్షించారు.

# భౌతికశాస్త్ర అనువర్తనాలపై అవగాహన

**గుణదల (విజయవాడ తూర్పు):** విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకుని ప్రతిభావంతులుగా ఎదగాలని జేఎన్‌టీయూ నానోటెక్నాలజీ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో భౌతికశాస్త్రంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైన్స్ విద్యార్థులు పాఠ్యాంశాల పై పట్టుసాధించి భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు. భౌతిక శాస్త్ర అనువర్తనాలను ప్రయోగాల ద్వారా ఆకళింపు చేసుకుని గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పారు. అవకాశాలను అందిపచ్చుకుని ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. అనంతరం భౌతిక శాస్త్ర సిద్ధాంతాలపై అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాయప్ప, అధ్యాపకులు సహాయ భాస్కరన్, శ్రీనివాస శాస్త్రి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి: 31.03.2022 *